بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 5

సంచిక 11

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

12 మార్చి 2020, 16 రజబ్ 1441, హి.ఖ, 12 అమాన్ 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا یَحۡسَبَنَّ الَّذِیۡنَ کَفَرُوۡۤا اَنَّمَا نُمۡلِیۡ لَہُمۡ خَیۡرٌ لِّاَنۡفُسِہِمۡ ؕ اِنَّمَا نُمۡلِیۡ لَہُمۡ لِیَزۡدَادُوۡۤا اِثۡمًا ۚ وَلَہُمۡ عَذَابٌ مُّہِیۡنٌ

"మేము అవిశ్వాసులకు ప్రసాదించిన విరామము వారికి మేలు కల్గించునని వారు ఎన్నడును ఊహించరాదు. వారు పాపములో మరింత అధికులగుటకు మాత్రమే మేము వారికి విరామము కల్పించుచున్నాము. వారికి అవమానకరమైన శిక్ష (విధించబడి) యున్నది. (ఆలే ఇమ్రాన్: 179).

**నా కుడి, ఎడమ వైపున నున్న దేవదూతలతో నేను ఆకాశము నుండి అవతరించితిని. నా దేవుడు నా కార్యమును పూర్తి చేయుటకు వారిని సిద్ధముగా నున్న హృదయములలో అవతరించును. వాస్తవానికి చేయుచున్నాడు. నేను మౌనము వహించినచో, నా కలము వ్రాయక నిలిచినచో నాతో అవతరించిన దేవదూతలు తమ కార్యమును నిలుపరు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

మనము యున్నటువంటి కాలములో ప్రదర్శన, ఆత్మ, వాస్తవము నుండి దూరము, నీతి, నిజాయితి లేమితనము, సత్యము, సద్గుణముల పవిత్రత నుండి దూరము, ఆశ, లోభితనము, ప్రాపంచికమును అతిగా కోరుట వంటివి హజ్రత్ ఈసా అలైహిస్సలాం కాలములో యూదులలో వ్యాపించినట్లే వ్యాపించినవి. ఆ కాలములో యూదులు నిజమైన సత్కార్యముతో పూర్తిగా దూరమైనట్లే, ఆచారములు, అలవాట్లను సత్కార్యములుగా భావించేవారు. అంతే గాక నీతి, నిజాయితి, అంతర్గత పరిశుభ్రత, న్యాయము పూర్తిగా వారిలో కనుమరుగయ్యెను. నిజమైన సానుభూతి, స్వచ్ఛమైన కరుణ నామమాత్రముగా కూడ లేకుండెను. వివిధ వస్తువులను ఆరాధించుట నిజమైన ఆరాధకుని స్థానము పొందెను. ఈ దుష్టత్వములన్నియు నేటి కాలములో బహిర్గతమైనవి. ధర్మబద్ధ వస్తువులను కృతజ్ఞత, విధేయతతో వినియోగించరు. నిషేధమును చేయుటలో ఎలాంటి ద్వేషము, అసహ్యత మిగలలేదు. అల్లాహ్ తఆలా గొప్ప ఆజ్ఞలను సాకులతో విస్మరింతురు. మన అధిక విద్యావంతులు కూడ అప్పటి విద్యావంతులు, బోధకుల కంటే తక్కువేమి కాదు. దోమలు వడబోయుదురు, ఒంటెలను మ్రింగెదరు. ఆకాశ రాజరికమును ప్రజల ముందు మూసివేయుదురు. తాము స్వయముగా అందులోకి వెళ్లరు, వెళ్లేవారిని పోనివ్వరు. సుదీర్ఘమైన నమాజులు చదివెదరు కాని హృదయములో ఆ నిజమైన పోషకుని ప్రేమ యుండదు. వేదికలపై కూర్చొని విలపించుచు ఉపన్యాసములు చేయుదురు. కాని అంతర్గత పనులు మరో విధముగా యుండును. వారి కనులు విచిత్రమైనవి. హృదయ పీడనము, మోసపూరిత పనుల సంకల్పము యున్నను రోధించు నైపుణ్యత గలవి. వారి నాలుకలు విచిత్రమైనవి. పూర్తిగా అపరిచితులైనను మిత్రుత్వ నినాదము చేయును. ఇదే విధముగా యూదులలోని అలవాట్లు నలువైపుల వ్యాపించుచున్నవి. ధర్మబద్ధత, దైవభీతిలో చాలా తేడా ఏర్పడినది. విశ్వాస బలహీనత దైవ ప్రేమను చల్లార్చెను. ఇహలోక ప్రేమలో ప్రజలు నలిగి పోవుచున్నారు. ఇటులనే జరగవలసి యుండెను. ఎందుకనగా హజ్రత్ ఆలీ సయ్యద్నా వ మౌలానా సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు భవిష్యవాణి చేసిరి. "ఈ సమాజముపై ఒక కాలము వచ్చును. వారు పూర్తిగా యూదులను పోల్చియుందురు. యూదులు చేసిన పనులన్నిటిని వీరు చేయుదురు. తుదకు యూదులు ఎలుక రంధ్రములో ప్రవేశించినచో వీరు కూడ ప్రవేశింతురు. అప్పుడు పారశీయులలో నుండి ఒకరు విశ్వాస బోధన చేయుటకు జన్మించును. విశ్వాసము ఆకాశమునకు చేరినను దానిని వారు అక్కడి నుండి పొందెదరు." ఇది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి. దీని వాస్తవమును దైవవాణి నాకు తెలిపెను. విస్తారముగా దీని విశ్లేషణను నాకు తెలిపెను. హజ్రత్ మసీహ్ ఇబ్నె మర్యమ్ కూడ వాస్తవానికి విశ్వాస బోధన ఇచ్చేవారు. హజ్రత్ మూసా (అ) తర్వాత 14 వందలసం॥లకు వారు అవతరించిరి యుండిరి. ఆ కాలములో యూదుల విశ్వాస స్థితి చాలా బలహీనమయ్యెను. విశ్వాస బలహీనత వలన వారు అన్ని దుష్టత్వములలో చిక్కుకొనిరి. అవి అవిశ్వాస శాఖలు. ఈ సమాజమునకు కూడ నబీ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత సుమారు 14 వందల సం॥ల కాలము గడవగానే యూదులలో ఏర్పడిన ఆ ఆపదలే వీరిలో అనేకముగా ఏర్పడినవి. తద్వారా వారి గురించి చేయబడిన భవిష్యవాణి పూర్తి అయ్యెను. కనుక అల్లాహ్ తాలా తమ సంపూర్ణ శక్తితో వీరికి విశ్వాస బోధన ఇచ్చుటకు మసీహ్‌ని పోలిన వ్యక్తిని పంపెను. అవతరించబోవు మసీహ్ నేనే, కోరినచో స్వీకరించుము. వినదగిన చెవులు యున్నవారు వినుము. ఇది దైవ కార్యము. ప్రజల దృష్టిలో విచిత్రమైనది. ఎవరైనా ఈ విషయమును తిరస్కరించినచో ఇంతకు ముందు కూడ సత్యవంతులను తిరస్కరించనైనది. జకరియ్యా కుమారుడైన యుహన్నా/ యహ్యాను యూదులు అసలు స్వీకరించలేదు. ఆకాశమున లేపబడి, మరల ఆకాశము నుండి అవతరించునని పవిత్ర గ్రంధములలో భవిష్యవాణి చేయబడిన వ్యక్తి ఇతడే నని హజ్రత్ మసీహ్ సాక్ష్యము కూడ ఇచ్చెను. అల్లాహ్ తఆలా సదా సంజ్ఞలతో పని తీసుకొనును. స్వభావము, ప్రత్యేకత, సామర్థ్యములను బట్టి ఒకరికి మరొకరి నామము సూచించును. ఇబ్రాహీమ్ హృదయము యున్న వ్యక్తి అల్లాహ్ తఆలా దృష్టిలో ఇబ్రాహీమ్ అనబడును. ఉమర్ ఫారూఖ్ హృదయము కలిగియున్న వ్యక్తి అల్లాహ్ తఆలా దృష్టిలో ఉమర్ ఫారూఖ్ అనబడును. ఈ సమాజములో కూడ అల్లాహ్ తఆలా సంభాషించు ముహద్దిస్‌లు యున్నచో వారు ఉమర్ అను హదీసును మీరు చదువరా? ముహద్దిసియ్యత్ హజ్రత్ ఉమర్‌తో అంతమైనదని దీని భావమా ? కానే కాదు. వాస్తవానికి ఎవరి ఆధ్యాత్మిక స్థితి ఉమర్ ఆధ్యాత్మిక స్థితి వలె నుండునో వారే అవసరమొచ్చినప్పుడు ముహద్దిస్‌లు అగుదురు. అందుకే నాకు కూడ ఒక సారి ఇట్లు దైవవాణి అందెను. **ఫీక మాద్దతున్ ఫారూఖియ్యతున్** బరాహీనె అహ్మదియ్యలో విస్తారముగా ప్రస్తావించిన విధముగా నాకు ఇతర మహానుల పోలికతో పాటు హజ్రత్ మసీహ్ స్వభావముతో కూడ ప్రత్యేక పోలిక గలదు. శిలువ విశ్వాసమును ముక్కలు ముక్కలు చేయుటకే నేను మసీహ్ పేరున పంపబడినాను. అందుకే నేను శిలువ విశ్వాసమును, పందులను (అనగా తప్పుడు విశ్వాసములను) హతమార్చుటకు పంపబడినాను. నా కుడి, ఎడమ వైపున నున్న దేవదూతలతో నేను ఆకాశము నుండి అవతరించితిని. నా దేవుడు నా కార్యమును పూర్తి చేయుటకు వారిని సిద్ధముగా నున్న హృదయములలో అవతరించును. ..... నేను మౌనము వహించినచో, నా కలము వ్రాయక నిలిచినచో నాతో అవతరించిన దేవదూతలు తమ కార్యమును నిలుపరు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

మసీహ్ మౌవూద్ దినోత్సంను పురస్కరించుకొని చదువగలరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలను ప్రస్తావించిరి. వాటిలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ.

ఒక చోట వారిట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యితిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను". (అర్బయీన్ నం.1 – రూహాని ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

ఈ కొద్ది కరపత్రములే కాక లేక ఒక్క సారి మాత్రమే కాక గమనించినచో వారు తమ ప్రకటన కంటే ముందు నుండి మృతి చెందే వరకు అనన్య కరపత్రములు వారు ప్రచురించిరి. ఇవన్ని ధార్మిక ప్రపంచ ఒక నిధి. ముస్లిములు, క్రైస్తవులు, ఇతర మతస్తులను కూడ వినాశనము కాకుండా రక్షించవలెనని వారిలో ఒక చింత యుండెను. వారు ఒంటరిగానే ఈ పని చేసేవారు. ఇందుకు వారెంతో కష్టపడేవారు. వారి పెద్ద పెద్ద రచనలు కూడ యున్నవి. మానవ జాతి పట్ల ప్రేమానురాగ వ్యాకులత, ప్రపంచ సవరణ బాధ వారి చిన్న కరపత్రముల ద్వారా కూడ బహిర్గతమగును. ప్రపంచ సవరణ అను ఈ బాధను కొనసాగించుట వారి జమాఅత్ సభ్యుల కర్తవ్యము కూడ. కనుక ఇటువైపు కూడ శ్రద్ధ వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధ, ఇందుకు వారి అసాధారణ కష్టము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక చోట ఇట్లు తెలిపిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభవాము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష పంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును". (ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 33 పుట 5,6 అల్ఫజల్ 11 జనవరి 1952)

మూడు, నాలుగు సంవత్సరముల క్రితము ఒకటి రెండు పుటలతో కూడిన కరపత్రములు సిద్ధము చేసి ప్రచారము చేయవలెనని నేను జమాఅతులకు సూచించితిని. లక్షల సంఖ్యలో చేయవలెనని ఇందుకు టార్గెట్ కూడ విధించి యుంటిని. తద్వారా ఇస్లాం అందమైన బోధన కూడ ప్రపంచమునకు తెలియును. ఇస్లాం వాస్తవికత ప్రపంచమునకు తెలియవలెను. ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్లో జామిఆ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఆ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టివలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించదంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగురము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగురము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు".(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

ఇది కరపత్రము వరకు పరిమితం కాదు. ఇతర విషయములలో కూడ స్వయం ప్రసన్నత, పేరు ప్రతిష్టల విషయము మెదడులో కలిగినప్పుడు మానవుడు దానికి కృషి (8వ పేజిలోని 2వ కాలంలో చదువ గలరు)

# జుమా ప్రసంగము

నేడు ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ అన్సారి (రజి). హజ్రత్ ముహమ్మద్ గారి తండ్రి పేరు ముస్లమ బిన్ సల్మా కాగా, తల్లి గారి పేరు ఉమ్మే సుహైమ్ అని, కాని పూర్తి పేరు మాత్రం ఖులైదత్ బిన్త్ అబూ ఉబైదహ్ అని, మరియు తాత గారి పేరు సల్మాయే కాకుండా ఖాలిద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. వీరు అన్సార్ తెగ ఔస్‌కు చెందినవారు. పైగా అబ్దుష్షహల్ తెగకు మిత్ర పక్షకులు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ గారి ఉర్ఫ్ అబ్దుల్లాహ్, అబూ అబ్దుర్రహ్మాన్, మరియు అబూ సయీద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది.

హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిరి. వీరు హజ్రత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) ద్వారా హజ్రత్ సాద్ బిన్ మఆజ్ (రజి) కంటే ముందే ఇస్లాంలో చేరిరి. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వీరికి సోదరులుగా చేసిరి. కాబ్ బిన్ అష్రఫ్, అబూరాఫి సలామ్ బిన్ అబూ హుఖైఖ్‌ను హతమార్చిన అనుచరులలో వీరు కూడ పాల్గొనిరి.

బదర్ సందర్భమున ముస్లిములకు ఒక అసాధారణ విజయము లభించి, ఖురైషీల నాయకులు చాలా మంది హతమైనప్పుడు ఈ క్రొత్త ధర్మము చిటికెలో అంమతయ్యేటట్లు లేదని అతనికి అర్థమయ్యెను. అందుకే బదర్ తర్వాత ఇస్లాంను అంతమొందించుటకు, నాశనము చేయుటకు అతడు పూర్తి సన్నాహాలు చేయుటకు సంకల్పించెను.

ఒకవేళ ఈ పరిస్థితులన్నింటిని దృష్ట్యా చూసినచో కాఅబ్ తను చేసిన ఈ ఒప్పందమును విస్మరించి ముస్లిములతోనే కాక అధికార ప్రభుత్వముతో తిరుగుబాటుకు పాల్పడెను. పైగా మదీనాలో అల్లర్లు, అలజడలను ప్రోత్సహించుటకు ప్రయత్నించెను. అంతకు మించి మదీనాలో యుద్ధ వాతావరణమును సృష్టించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించెను. ముసల్మానులకు వ్యతిరేకముగా అరబ్‌కు చెందిన తెగలను ఎంతో క్రూరముగా ఉద్రేకపరిచెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ప్రణాళికలు రచించెను.

ప్రస్థానం తరువాత ముసల్మానులు మరియు యూదుల మధ్య ఏర్పడినటు వంటి ఒప్పందము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సామాన్య నాగరికుడిగా కాకుండా ఒక ప్రజాస్వామ్యాధికారి స్థాయిలో మదీనాలో చేసుకోవడం జరిగింది. వివిధ వివాదస్పద, రాజకీయ విషయాలలో చివరి తీర్పు హుజూర్ (స)దే చెల్లునని అధికారంను కూడ ఇచ్చారు.

యుద్ధములో అబద్ధమాడుట, మోసమునకు పాల్పడుట ధర్మ బద్ధమా? అని కొందరు అడుగుతారు. 'అల్‌హర్‌బు ఖుద్‌అతున్' అనగా యుద్ధము ఒక మోసమ ని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీసులో తెలిపారు. ఫలితముగా యుద్ధములో మోసమునకు పాల్పడుటకు అనుమతించిరని భావించుట సరికాదు. ఎందుకనగా ఈ హదీసు మొదటి భావము యుద్ధములో మోసము చేయుటకు అనుమతి గలదని కాదు. యుద్ధమే ఒక మోసము అని అర్థం. అనగా యుద్ధ ఫలితమును గూర్చి ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రాలేము. అనగా యుద్ధంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. ఊహించని పరిణామాలు తారసపడుతాయి. కావున అవి యుద్ధముపై ప్రభావాన్ని చూపుతాయి.

కాబ్ బిన్ అష్రఫ్ హత్య చేయు విషయంలో ఎన్నో భిన్నాభిప్రాయాలు గలవు. ఇబ్నే సఅద్ ఆ ఘటనను రబీ ఉల్ అవ్వల్ మూడవ హిజ్రి అని పేర్కొనగా, ఇబ్నే హష్షామ్ మాత్రం జమాది ఉల్ ఆఖిర్‌లో జరిగిన సైద్ బిన్ హారిసా యుద్ధం తరువాత అని పేర్కొనడం జరిగింది. మరల వారిట్లు తెల్పిరి. నేను ఇక్కడ ఇబ్నే హష్షామ్ తెల్పిన తేదిలను అనుసరించడం జరిగింది.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ.07 ఫిబ్రవరి 2020 ( 07 తబ్లీఘ్ 1399 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు ప్రస్తావించనున్న అనుచరుని పేరు హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ అన్సారి (రజి). హజ్రత్ ముహమ్మద్ గారి తండ్రి పేరు ముస్లమ బిన్ సల్మా కాగా, తల్లి గారి పేరు ఉమ్మే సుహైమ్ అని, కాని పూర్తి పేరు మాత్రం ఖులైదత్ బిన్త్ అబూ ఉబైదహ్ అని, మరియు తాత గారి పేరు సల్మాయే కాకుండా ఖాలిద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. వీరు అన్సార్ తెగ ఔస్‌కు చెందినవారు. పైగా అబ్దుష్షహల్ తెగకు మిత్ర పక్షకులు. హజ్రత్ ముహమ్మద్ బిన్ ముస్లమ గారి ఉర్ఫ్ అబ్దుల్లాహ్, అబూ అబ్దుర్రహ్మాన్, మరియు అబూ సయీద్ అని కూడ పేర్కొనడం జరుగుతుంది. అల్లామా ఇబ్నే హజర్ దృష్టిలో అబూ అబ్దుల్లాహ్‌యే సరైనదనే అభిప్రాయం గలదు. మరొక కథనము ప్రకారం వీరు (రజి) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించడానికి 22 సంవత్సరాల ముందే జన్మించారు. మూర్ఖత్వపు కాలంలోనే ముహమ్మద్ అని నామకరణం చేసుకునే వారిలో వీరు ఒకరు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 338, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990) (అల్ అసాబా సంపుటి 6, పుట 28, ముహమ్మద్ బిన్ ముసల్మా (జి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) (ఉసదుల్ ఘాబా సంపుటి 5, పుట 106, ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

హజ్రత్ మూసా (అ) శుభవార్తనిచ్చినటు వంటి ప్రవక్త కోసం మదీనాలో ఉన్నటు వంటి యూదులు ఎదురుచూస్తుండేవారు. పైగావారు అవతరించునట్టి ప్రవక్త పేరు ముహమ్మద్ అని కూడ యూదులు ప్రచారం చేసేవారు. ఈ విషయం తెలుసుకున్న అరబ్‌దేశ మూర్ఖులు తమ పిల్లలకు ముహమ్మద్ అని పేర్లు పెట్టడం ప్రారంభించారు. సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుస్తకాలను అధ్యాయణం చేసినచో మూర్ఖత్వపు కాలంలోనే ఆశావాదంతో సుమారుగా ముగ్గురు నుండి 15 మంది వరకు ముహమ్మద్ అనే పేరును పెట్టుకున్నట్లు తెలుస్తుంది. సీరత్ ఇబ్నే హష్షామ్‌ను విశ్లేషించిన అల్లామా సుహైలీ గారు ముగ్గురు వ్యక్తులు తమ పేరును "ముహమ్మద్" గా పెట్టుకున్నట్లు వ్రాసారు. కాని అల్లామా ఇబ్నే అసీర్ మాత్రం ఆరుగురు ఆ పేరును పెట్టుకున్నట్లు వ్రాయగా, అబ్దుల్ వహాబ్ షెఅరాని గారు మాత్రం 14 మంది ఆ పేరును పెట్టుకున్నట్లు వ్రాసారు. ఆ 14 మంది పేర్లు మీ అవగాహన కొరకు ఇక్కడ నేను తెల్పుచున్నాను. వారు ఇలా గలరు. ముహమ్మద్ బిన్ సుఫ్యాన్, ముహమ్మద్ బిన్ ఉహైహా, ముహమ్మద్ బిన్ హుమ్రాన్, ముహమ్మద్ బిన్ ఖువఇయి, ముహమ్మద్ బిన్ అద్ది, ముహమ్మద్

బిన్ ఉసామా, ముహమ్మద్ బిన్ బరాఅ, ముహమ్మద్ బిన్ హారిస్, ముహమ్మద్ బిన్ హిర్మాజ్, ముహమ్మద్ బిన్ ఖౌలి, ముహమ్మద్ బిన్ యహమిది, ముహమ్మద్ బిన్ జైద్, ముహమ్మద్ బిన్ ఉసైదీ, ముహమ్మద్ ఫుఖైమి మరియు హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమ (లు) గలరు. (ముహమ్మద్ రసూలుల్లాహ్ వల్లజీనా మా అఉ సేకరణ అబ్దుల్ హమీద్, జోదహ్ అస్సహార్ సంపుటి 2, పుట 111-112) మక్తబతు మిస్రీ) (రోజల్ అన్ఫ్ షరహ్ ఇబ్నే హష్షామ్ సేకరణ అల్లామా సుహైలీ సంపుటి 1, పుట 280, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ ) ( ఉసదుల్ ఘూబా లి ఇబ్నే అసీర్ సంపుటి 5, పుట 72, ముహమ్మద్ బిన్ అహైహతు, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003) (కషఫల్ ఘమతు అన్ జమీఉల్ ఉమ్మతి లిల్ షఅరాని సంపుటి 1, పుట 283-284, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1998) (అల్ అసాబ సంపుటి 6, పుట 28, ముహమ్మద్ బిన్ ముస్లమ (రజి) ప్రచురణ , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమ ఆరంభములోనే ఇస్లాం స్వీకరించిరి. వీరు హ్రజత్ ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి) ద్వారా హ్రజత్ సాద్ బిన్ మఆజ్ (రజి) కంటే ముందే ఇస్లాంలో చేరిరి. హ్రజత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వీరికి సోదరులుగా చేసిరి. కాబ్ బిన్ అష్రఫ్, అబూరాఫి సలామ్ బిన్ అబూ హుఖైఖ్‌ను హతమార్చిన అనుచరులలో వీరు కూడ పాల్గొనిరి. వీరిద్దరు దుష్టులు. పైగా ముస్లిములకు నష్టము కలిగించుటకు అవకాశం కోసం ఎదురు చూసేవారు. ముసల్మానులపై దాడులు చేయించుటకు కూడ వెనుకాడేవారు కాదు. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై కూడ దాడి చేయించుటకు వ్యూహాన్ని రచించారు. కావున ఆ దుష్టులను హతమార్చుటకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అనుచరులను నియమించారు. కొన్ని యుద్ధ సందర్భాలలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తన బదులు వీరిని మదీనాకు నాయకునిగా నియమించారు.

హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమ కుమారులు జాఫర్, అబ్దుల్లాహ్, సాద్, అబ్దుర్రహ్మాన్, ఉమర్ వీరు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులుగా పరిగణింప బడుతారు. హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమ రజి తబూక్ యుద్ధము తప్ప ఇతర యుద్ధములన్నింటిలో పాల్గొన్నారు. తబూక్ యుద్ధము సందర్భమున వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి తీసుకొని మదీనాలో వుండి పోయిరి. (అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 6, పుట 28, 29 ముహమ్మద్ బిన్ ముస్లమ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995) (షరహ్ జర్కాని సంపుటి 2, పుట 511 హదీస్ బనీ నజీర్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1996).

ఇంతకు ముందు ప్రస్తావించినట్లు ఇస్లాం వ్యతిరేకులైన ఇద్దరు దుష్టులను హతమార్చుటలో హ్రజత్ ముహమ్మద్ బిన్ ముస్లమ కూడ పాలు పంచుకొనిరి. దీని కొంత వివరణ హ్రజత్ ఉబాదహ్ బిన్ బషర్ రజి ప్రస్తావనలో గత సంవత్సరమున్నర ముందు తెలిపితిని. అయినను కొన్ని విషయములు సంక్షిప్తముగా తెలుపుతాను. అవియే గాకుండా మరి కొన్ని విషయాలు గలవు. సీరత్ ఖాతమున్నబియ్యీన్ లో హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు కాబ్ బిన్ అష్రఫ్ హత్య గురించి ఇట్లు వ్రాసిరి. బదర్ యుద్ధము వలన మదీనాలోని యూదుల మనసులో ముసల్మానుల పట్ల వున్న ద్వేషము బహిర్గతం చేశారు. పైగా వారు వ్యతిరేకించడంలో కూడ రెచ్చి పోయారు. అందుకు తోడుగా అల్లరులు, అలజడులు సృష్టించడంలో కూడ అత్యుఉత్సాహాంను కనబర్చ సాగిరి. ఇదే కారణముతో కాబ్ బిన్ అష్రఫ్ హతమార్చు సంఘటన జరిగెను. కాబ్ మతపరంగా యూదుడైనను, వంశపరంగా యూదుడు కాదు. అతడు అరబ్ తెగలకు చెందినవాడు. అతని తండ్రి బనూ నబ్‌హాన్‌కు చెందినవాడు, పైగా అతి తెలివిని ప్రదర్శిస్తూ, అన్ని విధాలా చురుకుగా వుండేవాడు. మదీనాకు వచ్చి బనూ నజీర్‌తో సత్సంబంధములు పెంచుకొని, వారికి మిత్రపక్ష కుడయ్యెను. తుదకు అతనికి మంచి పలుకుబడి, అందరి మన్ననలు లభించినందున బనూ నజీర్ తెగకు చెందిన ప్రధాన నాయకుడు అబూరాఫి బిన్ అబిల్ హుఖీఖ్ తన కుమార్తెను అతనికిచ్చి వివాహము చేసెను. వారి ద్వారా కాబ్ జన్మించెను. అతడు పెద్దవాడైన తర్వాత తండ్రిని మించిన తనయుడు వలే తెలివి తేటలు సంపాదించెను. ఫలితముగా అరబ్‌లోని యూదులందరు అతనిని తన నాయకునిగా ఎన్నుకొనిరి. కాని నడవడికల పరంగా చూసినచో అతడు అత్యంత నీచముగా వ్యవహరించేవాడు. కుట్రలు, కుతంత్రాలు, కలహాలు ఏర్పర్చి విచ్చిన్నం చేయుటలో అతడు సిద్ధ హస్తుడై యుండెను. మంచి అనేది అతనిలో మచ్చుకు కూడ కనిపించేది కాదు. చెడులో, దుష్కార్యములలో, కలహాలు, విభేదాలు సృష్టించుటలో చాలా ఆరితేరినవాడు. మొత్తానికి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు యూదుల మధ్య పరస్పరం స్నేహము, శాంతి, సంధి, సంయుక్త రక్షణ గురించి కుదిరిన ఒప్పందములో ఇతర యూదులతో కలిసి కాబ్ బిన్ అష్రఫ్ కూడ పాల్గొనెను. కాని కాబ్ మనస్సు లోలోపల విద్వేషము, క్రోధపు నిప్పు రవ్వలు మండుచుండెను. అతడు రహస్యముగా ఇస్లాం, ఇస్లాం స్థాపకులకు విరుద్ధముగా కుట్రలు పన్నడం మొదలు పెట్టెను. అలా కాఅబ్ విద్వేషము చాలా భయంకరమైన స్థితిని ఎంచుకున్నది. అతడు తన కుట్రలు, కుతంత్రాలలో హద్దులు మీరిపోతూనే ఉన్నాడు. తుదకు బదర్ యుద్ధము తర్వాత అతడు అతి మోసపూరిత, విషపూరిత వ్యవహారమును ప్రారంభించెను. ఫలితముగా ముస్లిములకు ఎంతో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడెను.

బదర్ సందర్భమున ముస్లిములకు ఒక అసాధారణ విజయము లభించి, ఖురైషీల నాయకులు చాలా మంది హతమైనప్పుడు ఈ క్రొత్త ధర్మము చిటికెలో అంమతయ్యేటట్లు లేదని అతనికి అర్థమయ్యెను. అందుకే బదర్ తర్వాత ఇస్లాంను అంతమొందించుటకు, నాశనము చేయుటకు అతడు పూర్తి సన్నాహాలు చేయుటకు సంకల్పించెను.

బదర్ యుద్ధములో ముసల్మానులకు ఒక గొప్ప అఖండ విజయము లభించినప్పుడు, ఖురైష్‌ల గొప్ప గొప్ప నాయకులు యుద్ధంలో మరణించినప్పుడు ఈ నూతన ధర్మము అంత త్వరగా అంతము కాదని అతడు భవించెను. ముందుగా ఈ నూతన ధర్మము కొన్ని రోజల వరకే ఉండును, తరవాత దాని కదే అంతమగునని భావించెను. కాని ఇస్లాం విజయమును చూసి, బదర్ యుద్ధ ఫలితాలను చూసి, ఈ ధర్మము ఇలా అంతం కాదని భావించి, బదర్ యుద్ధము తరువాత అతడు తన తెలివి తేటలన్నింటిని ఇస్లాంను నాశనం చేయుటకు ఉపయోగించ సాగెను.

అతని ఊహకు భిన్నముగా బదర్ యుద్ధము ముసల్మానులకు ఒక పటిష్టతను చేకూర్చిందని కాఅబ్ గ్రహించిన వెంటనే అతడు ఆగ్రహంతో ఉగ్ర రూపంను దాల్చెను. ఆపై వెంటనే ప్రయాణమునకు ఏర్పాట్లు చేసుకొని అతడు మక్కాకు బయలు దేరెను. అక్కడికి చేరుకొని తన వాక్చాతుర్యంతో, పద్యములతో ఖురైషీల హృదయములలో రగులుతున్న మంటను మరింత రగుల్కొపెను. ముస్లిముల రక్త దాహము వారిలో పుట్టించెను. వారి హృదయములను ప్రతీకార, శత్రుత్వ భావాలతో నింపి వేసెను. కోపము, ఆగ్రహముతో వారు మండుతున్న సమయమున వారిని ఖానా కాబా ఆవరణలోకి తీసుకొని పోయి కాబా పరదాలను వారి చేతిలో పెట్టి ఇస్లాంను, ఇస్లాం స్థాపకులను అంతమొందించ నంత వరకు వారు శాంతించరని వారితో ప్రమాణములు చేయించెను.

అనంతరం ఆ దుష్టుడు ఇతర అరబ్ తెగల వైపు ప్రయాణించి ఒక్కొక్క తెగను సంప్రదించి ముస్లిములకు వ్యతిరేకంగా ద్వేషాన్ని నింపసాగెను. ఆపై మదీనాకు తిరిగి వచ్చి ముస్లిం మహిళల గురించి అశ్లీల పద్యములు పాడెను. అనగా తన రెచ్చగొట్టు పద్యములలో అతి అశ్లీల పద్ధతిలో ముస్లిం స్త్రీల గురించి ప్రస్తావించేవాడు. తుదకు అతడు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వంశమునకు చెందిన పవిత్ర స్త్రీలను సైతం తన పద్యములలో అసభ్యముగా ప్రస్తావించెను. దేశమంతటా వాటిని వినిపించెను. ఇంకా అతడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు కూడ ప్రణాళిక రచించెను. ఏదో ఒక విందు ఏర్పాటు చేసి వారిని ఆహ్వానించి కొందరు యువకుల ద్వారా వారిని హతమార్చుటకు కూడ పన్నాగము పన్నెను. కాని అల్లాహ్

తఆలా కృపానుసార ము సరైన సమయములో ఈ విషయము తెలిసినందున అతడు తన కుట్రలో సఫలము కాలేక పోయెను.

పరిస్థితి ఇంత వరకు దిగజారి కాబ్‌నకు వ్యతిరేకంగా ఒప్పంద ఉల్లగనం, తిరుగుబాటు, యుద్ధ ప్రేరణ, మోసము, అశ్లీల పదజాలము, హత్యా యత్న కుట్రల నిందలు ఋజువైనందున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణముగా మదీనా ప్రజలతో ఏర్పాటు కోసం చేసుకున్న ఒప్పందాల ప్రకారం, మదీనా ప్రజాస్వామ్యమునకు అధ్యక్షుడిగా, ప్రధాన న్యాయమూర్తిగా కాబ్ బిన్ అష్రఫ్‌ను తన ఈ దుష్కర్యల వలన హతమార్చవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిర్ణయించిరి. ఆ సమయంలో కాబ్ మోసపూరిత కుట్రల వలన మదీనాలో చాలా ధారుణమైన పరిస్థితులు ఏర్పడుచుండెను. బహిరంగ ప్రకటన ద్వారా అతనిని హత్య చేసినచో మదీనాలో భయంకరమైన అంతర్యుద్ధము ప్రారంభమయ్యే అవకాశముండెను. తద్వారా తీవ్రమైన రక్తపాతము జరగవచ్చును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్ని విధాలా ప్రయత్నించి, ధర్మబద్ధమైన త్యాగములు సమర్పించి అంతర్జాతీయ రక్తపాతమును నివారించదలచిరి. కావున కాబ్‌ను బహిరంగంగా హతమార్చక ఏదో ఒక సముచితైన అవకాశము చూసుకొని అతనిని హతమార్చవలెనని ఆదేశించిరి. కనుక వారు ఈ బాధ్యతను ఔస్ తెగకు చెందిన ఒక వినమ్రులైన అనుచరులు ముహమ్మద్ బిన్ ముస్లమరజికు అప్పగించిరి. ఏ పద్ధతిని అవలంభించినా ఔస్ తెగ నాయకుడు సాద్ బిన్ మఆజ్ రజితో చర్చించవలెనని వారికి సూచించిరి. అందుకు వారు, ఓ రసూలల్లాహ్! చాటుగా హతమార్చుటకు ఏదో విషయము చెప్పి అతనిని బయటికి తీసుకరావాలి కదా? అని విన్నవించుకొనిరి. అనగా ఏదో ఒక సాకు వెతికి దాని సహాయముతో కాబ్‌ను ఇంటి నుండి మయటకు తీసుకొచ్చి ఏదో ఒక సురక్షిత ప్రాంతములో హతమార్చవచ్చునని ముహమ్మద్ బిన్ ముస్లమ వేడుకొనిరి. అందుకు హుజూర్ (స) సరే అని అనిరి. అనంతరం హజ్రత్ సాద్ బిన్ మఆజ్ సలహాతో ముహమ్మద్ బిన్ ముస్లమ అబూనాయిల, ఇంకా ఇద్దరు ముగ్గురు ఇతర అనుచరులతో కలిసి కాబ్ ఇంటికి చేరుకొనిరి. కాబ్‌ను ఇంటి బయటికి పిలిచి అతనితో ఇట్లనిరి. మా నాయకులు అనగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మాతో దానములు అడుగుతారు, కాని మేము ధనికులము కాము. దయ చేసి మీరు మాకు కొంచెం అప్పు ఇవ్వగలరా? అని అడిగిరి. ఈ విషయము విని కాబ్ ఆనందము తో ఎగిరి గంతులేసెను. ఆపై మీరు అతనితో విసుగు చెంది అతనిని విడిచి పెట్టే రోజులు దూరము లేవని అనెను. అందుకు ముహమ్మద్ బిన్ ముస్లమ రజి ఏది ఏమైనప్పటికి మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించాము. ఆ విషయము అటుంచి మేము వచ్చిన పని అనగా మాకు అప్పు ఇవ్వగలవా? లేదా? అని ప్రశ్నించెను. అందుకు కాఅబ్ సరే. కాని ఏదైనా వస్తువు కుదువ పెట్టమని కోరెను. అప్పుడు ఏ వస్తువు? అని ముహమమద్ రజి అడిగిరి. తమ స్త్రీలను కుదువ పెట్టమని ఆ దుష్టుడు అనెను. ముహమ్మద్ రజి తమ కోపమును దిగమింగుకొని మీ లాంటి వ్యక్తి వద్ద మా స్త్రీలను ఎలా కుదువ పెట్టగలమని ఎదురు ప్రశ్నించిరి. అయితే మీ కుమారులను కుదువ పెట్టమని అతడనెను. ఇది కూడ అసాధ్యము , మేము అరబ్‌ల దూషణలను భరించలేమని. కాని మీరు అవకాశమిచ్చినచో మేము మా ఆయుధములను కుదువ పెట్టగలమని ముహమ్మద్ బిన్ ముస్లమా బదులిచ్చిరి. అందుకు కాబ్ ఒప్పుకొనెను. అప్పుడు ముహమ్మద్ బిన్ ముస్లమా అతని సహచరులు రాత్రి తిరిగి వస్తామని వాగ్దానము చేసి తిరిగి వెళ్ళిపోయిరి. రాత్రి అయిన తర్వాత ఈ బృందము ఆయుధములు తీసుకొని కాబ్ ఇంటికి చేరుకొనిరి. ఎందుకనగా ముందుగానే అనుమతి తీసుకున్నందున బహిరంగముగానే ఆయుధాలను తీసుకొని వెళ్ళుటకు ఎలాంటి ఆటకంము లేకుండెను. అతనిని ఇంటి నుండి బయటికి తీసుకొని వచ్చి అతనిని మాటలలో దింపి ఒక వైపుకు తీసుకవచ్చిరి. కొంత దూరం నడుస్తూ నడస్తూ వెళ్ళిన తరువాత ముహమ్మద్ బిన్ ముస్లమ లేదా అతనికి తోడుగా వచ్చిన వారిలో ఎవరో ఒకరు ఏదో ఒక సాకుతో కాఅబ్ తలపై చెయ్యివేసి, ఎంతో చాకచక్యముగా అతని వెంట్రుకలను ఒడిసి పట్టుకొని తన మిత్రులకు హతమార్చమని సూచించెను. ముందు నుండే ఆయుధాలతో సిద్ధముగా ఉన్న అనుచరులు, తమ ఆయుధాలతో వెంటనే వారు దాడి చేయగా కాఅబ్ మరణించి అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. ముహ్మద్ బిన్ ముస్లమ, వారి మిత్రులు అక్కడి నుండి త్వరగా తిరిగి వచ్చేసి ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వద్దకు చేరుకొని, అతని హత్య సమాచారము తెలిపిరి.

కాబ్ హత్య వార్త వ్యాపించినప్పుడు నగరములో తీవ్ర ఉత్కంఠ పరిస్థితి నెలకొనెను. యూదులు ఆగ్రహానికి గురైరి. మరుసటి రోజు ఉదయం యూదుల ఒక బృందము ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వద్దకు వచ్చి మా నాయకుడు కాబ్ బిన్ అష్రఫ్ ఈ విధంగా హతమైనాడని ఫిర్యాదు చేసిరి. ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వారి మాటలు విని ఇట్లనిరి. కాబ్ ఎటువంటి నేరములకు పాల్పడెనో మీకు తెలియదా? అనంతరం సంక్షిప్తముగా అతని ఒప్పంద ఉల్లంఘన, యుద్ధము ప్రేరణ, మోసము, అశ్లీల పద్యములు, హత్యా యత్న కుట్రలు మొదలగు చర్యలను గుర్తు చేసిరి. కావున వారు భయపడి మౌనము పాటించిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం వారితో ఇట్లనిరి. కనీసం ఇక ముందైనా మీరు శాంతి, పరస్పర సహకారముతో వుండండి. శత్రుత్వము, కుట్రలకు పాల్పడకండి. అప్పుడు యూదుల అంగీకారముతో భవిష్యత్తు కొరకు ఒక క్రొత్త ఒప్పందము వ్రాయబడెను. ఈ విధంగా ముస్లిములతో శాంతియుతముగా, సంధితో వుండుటకు, మోసము, కుట్రలతో దూరముంటామని క్రొత్తగా ఒప్పందము చేసుకొనిరి.

ఒకవేళ కాబ్ నేరస్తుడు కానిచో యూదులు ఎన్నడు ఇంత సులభంగా నూతన ఒప్పందము చేసుకునే వారు కాదు. అతని హత్యపై మౌనము వహించేవారు కాదు. మొత్తానికి ఇక మీదట మేము శాంతియుత జీవనాన్ని కొనసాగిస్తామని వారు సంధి చేసుకొనిరి. ఆ తరువాత యూదులు కాఅబ్ బిన్ అష్రఫ్ హత్యోదాంతమును గూర్చి ఏ రోజైన చర్చించి ముసల్మానులను నేరస్తులుగా భావించినట్లు చరిత్రకాలు ఎక్కడ ప్రస్తావించలేదు. ఎందుకనగా కాబ్ తన నేరములకు శిక్ష అనుభవించెనని వారు భావించిరి.

కాబ్ బిన్ అష్రఫ్ హత్య గురించి కొందరు పశ్చిమ చరిత్రకారులు చాలా వ్రాసిరి. ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లం పవిత్రతపై దాడి చేయుచు అతని హత్యపై చాలా విమర్శలు చేసిరి. కాని ఇచట గమనించవలసిన విషయమేమనగా ఒకటి ఈ హత్య సరియైనదా ? కాదా? రెండవది ఈ హత్యా పద్ధతి ధర్మ బద్ధమా? కాదా?అని ఆలోచించాలి.

మొదటి విషయమును గూర్చి ఇక్కడ గుర్తుంచుకోవలసిన అంశమేమనగా, కాఅబ్ బిన్ అష్రఫ్ ఆంహజ్రత్ సల్లల్లా అలైహి వసల్లంతో శాంతి, సామరస్యలతో జీవితంను కొనసాగిస్తామని ఒప్పందము కుదుర్చుకొనెను. ముస్లిముల కు వ్యతిరేకంగా చర్యలకు పాల్పడుట ప్రక్కకు పెట్టినచో బయటి శత్రువులకు వ్యతిరేరంగా ముస్లిములకు సహాయము చేస్తామని, ముస్లిములతో స్నేహపూర్వక సత్సంబంధము లు కొనసాగిస్తామని అతడు ఒప్పందము చేసెను. అంతేగాకుండా మదీనాలో ఏర్పాటు చేయబడుచున్న ప్రభుత్వంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రధాన న్యాయాధికారులని, అన్ని రకాల వివాదస్పదములలో చివరి తీర్పు వారిదే ఆమోదయోగ్యమని కూడ ఒప్పందం చేసెను. కావున ఈ ఒప్పందమును అనుసరించియే మదీనాకు చెందిన యూదులు తమ తమ వ్యాజ్యములను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ప్రవేశపెట్టబడేవి. హుజూర్ (స) వాటి విషయంలో తీర్మాణం చేసేవారు.

ఒకవేళ ఈ పరిస్థితులన్నింటిని దృష్ట్యా చూసినచో కాఅబ్ తను చేసిన ఈ ఒప్పందమును విస్మరించి ముస్లిములతోనే కాక అధికార ప్రభుత్వముతో తిరుగుబాటుకు పాల్పడెను. పైగా మదీనాలో అల్లర్లు, అలజడలను ప్రోత్సహించుటకు ప్రయత్నించెను. అంతకు మించి మదీనాలో యుద్ధ వాతావరణమును సృష్టించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించెను. ముసల్మానులకు వ్యతిరేకముగా అరబ్‌కు చెందిన తెగలను ఎంతో క్రూరముగా ఉద్రేకపరిచెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ప్రణాళికలు రచించెను. కావున ఇలాంటి పరిస్థితులలో కాఅబ్ నేరములు, అనగా నేరముల పుటను చూసి కూడ అతనికి వ్యతిరేకముగా ఎలాంటి చర్యలు

తీసుకోకూడదా?. యూదులలో ఏర్పడినటు వంటి అల్లరులను, అలజడులను అడ్డుకోవడం కోసం కాబ్ హతమార్చడం గాకుండా మరేదైన చిన్న పాటి శిక్ష విధించవచ్చునా?. నేటి కాలంలో అభివృద్ధి చెందిన దేశాలుగా పేరు తెచ్చుకున్న దేశాలలో విద్రోహం, ఒప్పంద ఉల్లంఘన, యుద్ధం కొరకు ప్రేరేపించడం, హత్య చేయుటకు ప్రణాళికలు రచించడం వంటి నేరాలలలో దోషులకు మరణ శిక్షను విధించడం లేదా?.

మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు, మరల ఇలా వ్రాసిరి. ఇప్పుడు హత్యచేయబడిన విధానంను గూర్చి ప్రశ్న తలెత్తును. కాబ్‌ను హతమార్చిన పద్ధతి సరియైనదా? కాదా? అనే ప్రశ్న ఇంకా మిగిలి వున్నది. అనగా ఏ విధముగా హత్య చేయబడ్డాడు?. ఈ ప్రశ్న మిగిలి యున్నది.

ఈ విషయంలో గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా, ఆ కాలంలో అరబ్‌లో ఎలాంటి క్రమబద్ధమైన ప్రభుత్వము ఉండేదికాదు. ప్రతి వ్యక్తి, ప్రతి తెగ స్వయం ప్రతిపత్తిని కలిగి యుండేది. ఇటువంటి పరిస్థితిలో కాబ్‌నకు వ్యతిరేకంగా వ్యాజ్యము వేసి అధికారికంగా మరణశిక్ష విధించమని సంప్రదించుటకు ఎక్కడ ఏ న్యాయస్థానమున్నది?. కాఅబ్ నాయకుడిగా ఉన్నటు వంటి మరియు ముసల్మానులకు వ్యతిరేకముగా ద్రోహం చేసినట్టి మరియు రోజు రోజుకు ఆగడాలలో శృతి మించిపోతున్న అతని వర్గమువారైన యూదుల వద్దనే ఫిర్యాదు చేయవలసి యుండెనా?. లేకా ముసల్మానుల రక్తపాతాన్ని కోరుకుంటున్న మక్కా వాసుల వద్ద ఫిర్యాదు చేయవలసి యుండెనా?. లేక గత మూడు నాలుగు మాసాలలో మదీనాపై దాడి చేయుటకు మూడు నుండి నాలుగు సార్లు సులైమ్ మరియు ఘత్ఫాన్ తెగల వారి సానుభూతిని కూడగట్టు కోవలెనా?.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇలా వ్రాసిరి. కావున ఒక్కసారి ఆలోచించండి. ఒకవ్యక్తి ఉద్రేకపర్చే విధముగా, యుద్ధానికి సిద్ధమయ్యే విధముగా, అల్లరులు, అలజడులను సృష్టిస్తూ, హత్యా ప్రయత్నం చేసి, తనకోసం మదీనా నగర వాసులకోసం ఒక భయంకర పరిస్థితులను నెలకొల్పినప్పుడు తమ ఆత్మ రక్షణ కోసం సమయంను చూసుకొని అతనిని హతమార్చడం కంటే మరేదైనా మార్గము వారి ముందు ఉన్నదా?. ఎందుకనగా ఒక దుష్టుడు, దుర్మార్గుడు వలన శాంతి సామరస్యలతో ఉన్నటు వంటి నగరంలో రక్తపాతం ఏర్పడడం కంటే, దేశం శాంతి యుతం గా ఉండడం కోసం అతనిని హత్య చేయడం ఎంతో ఉత్తమమైన మార్గమే అవుతుంది కదా!.

ఇక్కడ గుర్తుంచుకున్న మరొక విషయమేమనగా, ప్రస్థానం తరువాత ముసల్మానులు మరియు యూదుల మధ్య ఏర్పడినటు వంటి ఒప్పందము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సామాన్య నాగరికుడిగా కాకుండా ఒక ప్రజాస్వామ్యాధికారి స్థాయిలో మదీనాలో చేసుకోవడం జరిగింది. వివిధ వివాదస్పద, రాజకీయ విషయాలలో చివరి తీర్పు హుజూర్ (స)దే చెల్లునని అధికారంను కూడ ఇచ్చారు. కావున హుజూర్ (స) దేశపరిరక్షణ కోసం కాఅబ్ దుష్కార్యముల దృష్ట్యా అతనికి మరణశిక్ష విధించారు.

కావున ఈ మరణ శిక్ష విషయంలో ఎలాంటి ఆరోపణలు చేయబడవు. మరల చరిత్ర చెప్పునదేమనగా, స్వయముగా యూదులు కాబ్‌కు విధించబడిన శిక్షను అతడి పాపాలకు అనుగుణమైనదని భావించి మౌనంగా ఉండిపోయిరి. కావున ఈ విషయంలో కూడ ఎలాంటి ఆరోపణలు ఉండవు. ఒకవేళ అరోపణలు చేయదలచినచో మరణశిక్ష విధించుటకు ముందు యూదులను పిలిచి కాబ్ చేసిన నేరాలను గూర్చి ఎందుకు తెలియజేయలేదు?, నేరాలు నిరూపితమైన తరువాత చట్టపరంగానే అతడిని అందరి ముందు శిక్షించవచ్చును కదా? అని ఆరోపణలు చేయవచ్చును. కాని అందుకు మా సమాధాన మేమనగా, ఆనడు ఏర్పడిన పరిస్థితులను దృష్ట్యా ఇలాంటి విధానాన్ని అనుసరించినచో అంతర్జాతీయ సమస్యలు ఎదురయ్యేవి. పైగా చాలా భయంకరమైన పరస్థితులు ఎదురయ్యేవి. పైగా మదీనాలో రక్తపాతం ప్రారంభమవవచ్చును. అంతకు మించి పరస్పరం అంతర్యుద్ధాలు కూడ మొదలయ్యేవి. కావున మౌనంగా, త్వరగా పూర్తి అయ్యే విధానాన్ని , ప్రయోజనాన్ని చేకూర్చునట్టి మార్గమును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజా శ్రేయస్సు దృష్ట్యా, శాంతి సామరస్యతల దృష్ట్యా అవలంభించవలసి వచ్చి రహస్యముగా కాబ్‌కు మరణదండనను విధించడం జరిగింది. అంతేగాని ఇందులో ఎలాంటి మోసానికి చోటు లేదు. పైగా ఈ శిక్ష ఎల్లప్పటికి గోప్యముగానే ఉంచాలనే ఆలోచన కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారికి లేకుండెను. ఎందుకనగా మరుసటి రోజు యూదుల బృందం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోగా, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంటనే ఎలాంటి తడబాటు లేకుండా వారికి అతని నేరాలన్ని లెక్కింపజేయడం జరిగింది. పైగా ఆ శిక్షకు తామే స్వయముగా బాధ్యతను తీసుకుంటూ అందులో ఎలాంటి మోసము లేదని నిరూపించడం జరిగింది. పైగా ఫలాన ఫలాన భయంకర నేరాలకు ప్రతిఫలముగానే కాబ్‌కు ఇలాంటి శిక్ష విధించడం జరిగిందని అది కూడ తమ ఆదేశానుసారమే అమలు చేయబడిందని అక్కడి యూదులకు ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది.

ఇక్కడ మిగిలిన మరొక ఆరోపణ ఏమిటనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు అబద్ధము మరియు మోసం చేయుటకు అనుమతినిచ్చారు. మొత్తానికి ఇది అబద్ధం, అనేక కథనాలు ఈ విషయాన్ని ఖండిస్తున్నాయి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబద్ధము మరియు మోసము చేయమని ఏ మాత్రం అనుమతినివ్వలేదు. బుఖారి కథనాన్ని చూసినచో ఇలా గలదు. ముహమ్మద్ బిన్ ముస్లమ రజి హుజూర్ సల్లల్లాహు అలైహి వస్లలంతో కాబ్‌ను రహస్యముగా హతమార్చుటకు ఏదో ఒక కారణమును చూపవలెను కదా? అన్ని విన్నవించుకోగా, హుజూర్ (స) రహస్యముగా శిక్షించడం వలన జరిగే ఒక గొప్ప ప్రయోజనం కొరకు కేవలం ఆం అనే ఒక్క పదాన్ని మాత్రమే సమాధానముగా పలికారు. అంతకు మించి ఆ సమయంలో హుజూర్ (స) లేదా ముహమ్మద్ బిన్ ముస్లమ రజి వైపు నుండి ఎలాంటి వివరణగాని, మాటమంతికాని జరుగలేదు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉద్దేశం కేవలం ముహమ్మద్ బిన్ ముస్లమ మరియు అతని మిత్రులు కాబ్ ఇంటికి వెళ్ళి ఏదో ఒక కారణంతో అతనిని మాటలలో పెట్టి నిశబ్ధముగా ఇంటి నుండి బయటికి తీసుకరావలెను. అంతకు మించి మరొకటి ఏమియును లేదు. ఇందులో ఎలాంటి మోసము లేదు. చివరికి యుద్ధములో కూడ గుడాచారులు తమ బాధ్యతలను నిర్వహించుటకు వారికి కూడ ఇలాంటి ఏవో కారణాలు చూపవలసి ఉంటుంది. ఈ విషయంలో ఏ వివేకవంతుడికి ఎలాంటి ఆరోపణలు ఉండేవి కావు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వం ఎంతో పవిత్రమైనది. మిగిలినది ఇక ముహమ్మద్ బిన్ ముస్లమ రజి మరియు అతని మిత్రులు. వారు అక్కడికి వెళ్ళి కొన్ని కారణాలను చూపారు. వారి మాటలలో కూడ ఎలాంటి మోసము, అబద్ధము లేకుండెను. వారు ఉద్దేశపూర్వకముగా ఎలాంటి అబద్ధమును మాట్లాడలేదు. కాని వారు తమ లక్ష్యమును దృష్టియందుంచుకొని పరిపరి అర్థాలు వచ్చు కొన్ని విషయాలను

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్ 9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

మాత్రం తప్పకుండా మాట్లాడి ఉంటారు. అనేక భావాలు వచ్చునట్టి విధముగా మాట్లాడి ఉండవచ్చును. అలా మట్లాడకుండా తమ ఉద్దేశమును పూర్తి చేయలేరు. యుద్ధ వాతవరణంలో ఒక ప్రయోజనకరమైన, సద్భావన ఉద్దేశం కొరకు స్పష్టమైన విషయాన్ని ప్రస్తావించుటకు బదులు ఇలాంటి రెండు అర్థాలు వచ్చునట్టి విషయాలు మాట్లాడడం ఒక వివేక వంతుడి దృష్టిలో తప్పుకాదు.

యుద్ధములో అబద్ధమాడుట, మోసమునకు పాల్పడుట ధర్మ బద్ధమా? అని కొందరు అడుగుతారు. 'అల్‌హర్‌బు ఖుద్‌అతున్' అనగా యుద్ధము ఒక మోసమ ని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక హదీసులో తెలిపారు. ఫలితముగా యుద్ధములో మోసమునకు పాల్పడుటకు అనుమతించిరని భావించుట సరికాదు. ఎందుకనగా ఈ హదీసు మొదటి భావము యుద్ధములో మోసము చేయుటకు అనుమతి గలదని కాదు. యుద్ధమే ఒక మోసము అని అర్థం. అనగా యుద్ధ ఫలితమును గూర్చి ఒక ఖచ్చితమైన నిర్ణయానికి రాలేము. అనగా యుద్ధంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. ఊహించని పరిణామాలు తారసపడుతాయి. కావున అవి యుద్ధముపై ప్రభావాన్ని చూపుతాయి. కావున ఫలితము ఎలా ఉంటుంది అనే విషయమును స్పష్టముగా తెలుపలేము. హదీస్‌లలో ఈ కథనము రెండు విధాలుగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్‌హర్‌బు ఖుద్ అతున్ అని తెల్పిరి. అనగా యుద్ధమనేది ఒక మోసము. మరొక కథనములో ఈ విధముగా గలదు. సమ్మిఉల్ హర్‌బు ఖుద్‌అతున్ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధమునకు మోసము అని పేరు పెట్టారు. కావున అల్ హర్‌బు ఖుద్‌అతున్‌ను కలిపి చూసినచో యుద్ధంలో మోసము చేయాలనే ఉద్దేశం హుజూర్ (స)కు లేకుండెను. అర్థమేమనగా యుద్ధమే ఒక మోసము. ఒకవేళ యుద్ధములో మోసము చేయుటకు అనుమతి గలదు అని అర్థం తీసుకున్నచో దాని అర్థం కూడ కేవలం యుద్ధములో వివిధ ఎత్తుగడలు వేయడం, శత్రువులకు అర్థం కాని విధముగా వ్యవహరించడం అవుతుంది. అంతేగాని అబద్ధము, మోసము చేయడమని ఏమాత్రం కాదు. ఎందుకనగా ఇక్కడ ఖుద్‌అతున్ యొక్క అర్థమేమనగా, యుద్ధములో వ్యూహాత్మకముగా వ్యవహరించడం, ఎత్తుగడలు వేయడం అని మాత్రమే అర్థం. అబద్దం, మోసము ఏ మాత్రం కాదు. కావున యుద్ధములో తమ శత్రువును ఏదో ఒక కారణంతో పరాలోచనలోకి పంపుతూ అతనిని తమ వశం చేసుకోవడం తప్పుకాదు.

వ్యూహాత్మకముగా వ్యవహరించడం కూడ అనేక రకాలుగా ఉంటాయి. ఉదా॥ ఒక విశ్వసనీయమైన కథనములో ఈ విధముగా గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని సార్లు యుద్ధమునకు బయలు దేరునప్పుడు గమ్యమును తెలిపేవారు కాదు. కొన్ని సందర్భాలలో దక్షణం వైపు ప్రయాణించ వలసి ఉండగా, హుజూర్ (స) ముందుగా ఉత్తరము వైపు ప్రయాణించి కొంత దూరం వెళ్ళిన తరువాత దక్షిణమునకు వెళ్ళేవారు. ఎక్కడి నుండి వచ్చారని ఎవరైనా అడిగితే మదీనా అని చెప్పే బదులు వారు విడిది చేసిన చోటును గూర్చి చెప్పేవారు. శత్రువుల ఊహకు అందని విధముగా వ్యూహాత్మకతను ఎంచుకునే వారు. శత్రువును విస్మరణకు గురి చేయుటకు అనుచరులు రణరంగము నుండి వెనుకకు వచ్చి మరల అకస్మాత్తుగా శత్రువులపై దాడి చేసే వారు. ఈ విషయాలను ధర్మబద్ధమనియే ఖుర్‌ఆన్ కూడ పేర్కొంది. ఇవన్నియు ఖుద్‌అతున్ అనబడును. వీటిని యుద్ధములో ప్రయోగిస్తారు. నేడు కూడ వీటిని ధర్మబద్ధమని భావించబడెను. కాని అసత్యము, మోసమునకు పాల్పడకూడదని ఇస్లాం గట్టిగా నొక్కి చెప్పెను. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాధరణముగా ఇలా తెలిపేవారు. ఇస్లాంలో అల్లాహ్‌కు సాటిగా ఏర్పర్చుకునే వారిని, తల్లిదండ్రుల హక్కులను నెరవేర్చని వారిని, అబద్దము పలుకువారిని పెద్ద పాపాత్ములుగా భావించబడును. మరల ఇట్లనిరి. విశ్వాసం మరియు పిరికితనం రెండు ఒకే చోట ఏకం కాజాలవు. వాస్తవానికి విశ్వాసం మరియు అబద్దము ఎప్పుడు ఒకే చోట ఏకం కాజాలవు. ద్రోహం మరియు మోసంను గూర్చి మరల ఇలా తెల్పిరి. ఏ వ్యక్తి అయితే ద్రోహం చేయునో అతడు ప్రళయ దినమున దేవుని అతి కఠినమైన ఆగ్రహానికి గురి అవును. మొత్తానికి యుద్ధంలో ఖుద్‌అతున్‌కు ఇచ్చినటువంటి అనుమతి అది నిజమైన ద్రోహం, మోసపూరితమైనది కాదు. దానితో కేవలం యుద్ధంలో శత్రువులను ఆందోళనకు గురి చేయునట్టి ఎత్తుగడలు మాత్రమే వేయడం జరుగుతుంది. అది బహిర్గతముగా చూసేవారికి మోసం, దగా, అని అనిపిస్తుంది. కాని వాస్తవానికి అలా ఉండవు. ఈ క్రమంలోనే హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఇలా తెల్పిరి. మా దృష్టిలో పైన పేర్కొనబడిన హదీస్ ఈ విషయాన్ని బలపరుస్తుంది. ఆ హదీస్ ఏమిటనగా, ఉమ్మే కుల్సూమ్ బిన్ ఉక్బా ఇలా ఉల్లేఖించిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కేవలం మూడు సందర్భాలలో ఇలాంటి సంభాషణలు జరుపుటకు అనుమతించినట్లుగా విన్నాను. వాస్తవానికి అవి అబద్దాలు కావు, కాని వినేవారికి అవి అబద్దాలు అని అనిపించును. మొదటి సందర్భం యుద్ధంలో, రెండవ సందర్భం తగాద పడుచున్న వ్యక్తుల మధ్య సంధి కుదుర్చుటకు, మూడవది భర్త భార్యతోగాని, భార్య భర్తతోగాని ఏదేని విషయంలో సంతోష పర్చుటకు. సద్భావన అన్ని వేళలలో సద్భావనగానే ఉండాలి. ఎల్లప్పుడు సత్యమును అనుసరించునదై ఉండాలి.

ఈ హదీస్‌లో కూడ ఎలాంటి అనుమానంనకు చోటు లేదు. ఖుద్‌అతున్ అనే విషయాన్ని యుద్ధంలో అనుమతించిన విధానంలో అబద్దము, మోసం ఏ మాత్రం కాదు. అవి కేవలం శత్రువులకు అర్థం కాని విధమైన ఎత్తుగడలు వేయడమని అర్థం. ఈ విధానాన్ని అన్ని జాతుల వారు, అన్ని మతాల వారు అనుసరిస్తుంటారు.

కాఅబ్ బిన్ అష్రఫ్‌కు చెందిన ఘటణ ఇబ్నే హష్షామ్‌లో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. కాబ్ హత్య చేయబడిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఇలా తెల్పిరి. ఇకపై మీరు ఏ యూదుడిపై ఆధికత్యను సాధించినను అతనిని హతమార్చుము. కావున ఒక అనుచరుడు ముహైస అనే ఒక యూదుడిపై దాడి చేసి హతమార్చెను. ఈ కథనమునే అబూ దావూద్‌లో కూడ పొందుపర్చడం జరిగింది. ఈ రెండు కథనాలు ఇబ్నే ఇస్‌హాఖ్‌యే ఉల్లేఖించడం విశేషం. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇలా వ్రాసినారు. కథనాల దృష్ట్యా ఈ కథనము చాలా బలహీనమైనదిగా, నమ్మశక్యం కానిదిగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏనాడు ఇలా ఆదేశించలేదు. ఎందుకనగా ఇబ్నే హష్షామ్ ఆ కథనమును ఎలాంటి ఆధారము లేకుండా పొందుపర్చాడు. ఎలాంటి మూలంను పేర్కొనలేదు, అబూ దావూద్ కూడ పేర్కొన్న మూలం కూడ చాలా బలహీనమైనది. అమోదయోగ్యం కానిది. ఈ కథనములో ఇబ్నే ఇస్‌హాఖ్ నేను ఈ కథనాన్ని జైద్ బిన్ సాబిత్ గారి ఒక స్వతంత్ర బానిస నుండి విన్నాను అని తెలిపెను. అందులో ఆ సేవకుడి పేరు ఎక్కడ ప్రస్తావించబడలేదు. అతడు ఎవరు ? అతని పేరు ఏమిటి? అనే విషయాలు పేర్కొనలేదు. ముహిస అనే ఒక పేరులేని సేవకురాలితో విన్నాడు. అది కూడ ఒక సేవకురాలి కథనము. ఆమే పేరు కూడ సరిగా తెలియదు. ఏ కథనములో కూడ ఇలాంటి

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

పేరు ఎక్కడ ప్రస్తావించబడలేదు. ఆ బాలిక తన తండ్రితో విన్నట్లు కూడ లేదు. కావున ఇలాంటి పేరు ఊరు లేని కథనాన్ని, సందర్భానికి భిన్నముగా ఉన్నటు వంటి కథనాన్ని ఎవరు అంగీకరించరు. ఒక వేళ వాస్తవాన్ని పరీక్షించి చూసినను అందులో ఉన్నటు వంటి విషయం కూడ అసత్యమనే కేవలం అది ఒక కల్పితమని మాత్రమే తెలుస్తుంది. ఎందుకనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం విధానానికి ఈ హదీస్ పూర్తి భిన్నముగా గలదు. హుజూర్ (స) ఇలాంటి ఆదేశాలు ఎన్నడు ఇవ్వలేదు. ఒకవేళ ఇది సాధరణమైన ఆదేశమని భావించినను ఈ కథనము ప్రకారం చాలా హత్యలు జరిగి ఉండాలి. కాని అలా జరుగలేదు. ఇలాంటి ఘటనలకు గూర్చిన ప్రస్తావనయే లేదు. కేవలం ఒకే ఒక సంఘటనను గూర్చి కథనమే గలదు. కావున ఇది ఒక సాధారణమైన ఆదేశము కాదనే విషయం స్పష్టముగా అర్ధమవుతుంది. మరల సహి కథనము ప్రకారం మరుసటి రోజునే యూదుల ఒక బృందం ఒక నూతన ఒప్పందమును కుదుర్చుకోవడం వంటివి చూసినచో అలాంటి ఒప్పందాలు ఉన్నప్పటికి ఇలాంటి సంఘటణలు చోటు చేసుకోవడం అనేది సాధ్యం కాని విషయం. ఒకవేళ ఇలాంటి ఘటణలు చోటు చేసుకున్నచో తప్పకుండా యూదులు ఆర్తనాదాలు చేసేవారు. అల్లరులు సృష్టించేవారు. కాని చరిత్రలో ఇలాంటి అల్లరులు యూదులు చేసినట్లు ఎక్కడ ప్రస్తావించడం జరుగలేదు. కావున కథనాలను, యదార్థాలను పరిశీలించి చూసినచో ఈ కథనము అసత్యమని అర్థమవుతుంది. ఒకవేళ ఇందులో ఏదేని వాస్తవమున్నదని భావించినచో అది కేవలం కాబ్ బిన్ అష్రఫ్‌ను హత్య చేసిన తరువాత మదీనాలో ఒక అలజడి మొదలైనది. యూదులు ఉద్రేకానికి గురైనారు. ఆ సమయంలో యూదుల ప్రవర్తనను చూసి, వారి నుండి పోంచి ఉన్నటు వంటి ప్రమాదాన్ని అంచనా వేసి తమ అనుచరులకు ముందు జాగ్రత చర్యగా ఆదేశించి ఉండవచ్చును. కాని ఈ అనుమానాన్ని బలపర్చు ఎలాంటి ఆధారము కూడ లేదు. అనగా యూదులు మీపై దాడి చేయుటకు వచ్చినచో మీరు మీ ఆత్మరక్షణకై వారిని హతమార్చుమని ఆదేశించినట్లు ఎక్కడ లేదు. కాని వారి ఉద్రేకము కూడ కేవలం కొన్ని గంటల వరకే ఉన్నట్లు తెలుస్తుంది. ఎందుకనగా ఆ తరువాత ఇరువురి మధ్య ఒప్పందం కుదిరింది. ఆ తరువాత మదీనా అంతయు శాంతి సామరస్యలతో సాధరణ జనజీవన విధానం కొనసాగింది.

మరల వారిట్లు వ్రాసిరి. కాబ్ బిన్ అష్రఫ్ హత్య చేయు విషయంలో ఎన్నో భిన్నాభిప్రాయాలు గలవు. ఇబ్నే సఅద్ ఆ ఘటనను రబీ ఉల్ అవ్వల్ మూడవ హిజ్రి అని పేర్కొనగా, ఇబ్నే హష్షామ్ మాత్రం జమాది ఉల్ ఆఖిర్‌లో జరిగిన సైద్ బిన్ హారిసా యుద్ధం తరువాత అని పేర్కొనడం జరిగింది. మరల వారిట్లు తెల్పిరి. నేను ఇక్కడ ఇబ్నే హష్షామ్ తెల్పిన తేదిలను అనుసరించడం జరిగింది.

(సీతర్ ఖాతమున్నబీయ్యాన్ సేకరణ హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి పుట 466-477)

మొత్తానికి ఇంకా ఒకటి రెండు కథనాలు గలవు. వాటిని నేను తదుపరి జుమాలో ప్రస్తావించెదను. ఇన్షా అల్లాహ్.

(2వ పేజి తరువాత) చేసినచో దానితో ఎలాంటి లాభము కలుగక నష్టములు అధికమగును. ఇప్పుడు ప్రచార మైదానములో అల్లాహ్ తాలా కృపానుసారము ఎంత విశాలత ఏర్పడినదనగా ఎవరైనా వ్యక్తిగతంగా కరపత్రము ప్రచురించినా అది చాలా తక్కువే అగును. కాని తమ పరిధిలోనే స్వయం ప్రసన్నత కొద్ది గొప్ప బహిర్గతమగును. కాని సదుద్దేశముతో చేయబడినచో, అందరు కేవలం స్వయం ప్రసన్నత కొరకు చేయుచున్నారని కాదు. కొందరు సదుద్దేశులు కూడ యుందురు. ఎవరైనా స్వయముగా ముద్రించుచున్నా, వారి దృష్టిలో అది మంచిదైనచో దానిని విశాలముగా చేయవలెను, వ్యాపింపజేయవలెను. ఎవరి హృదయములోనైనా మంచి ఆలోచన కలిగినచో, దానితో కరపత్రము సిద్ధము కాదలచినచో అకర్షితముగా యున్నచో, ప్రజల దృష్టిని అకర్షించే విధముగా యున్నచో, వ్యాసము కూడ మంచిగా యున్నచో దానిని జమాఅత్ వ్యవస్థకు అందించవలెను. అది లాభదాయకమైనచో దానిని జమాఅత్ వ్యవస్థ ముద్రించవలెను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అనుచరుల గురించి గల హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిన పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

ఒక చోట వారిట్లనిరి. "అఫ్ఘానిస్తాన్ అమరులపై రాళ్ళు పడుచున్నప్పుడు వారు ఆందోళన చెందలేదు. స్థిరత్వము, ధైర్యముతో వాటిని స్వీకరించేవారు. విపరీతముగా వారిపై రాళ్ళు పడినప్పుడు సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్, నీమతుల్లాహ్ ఖాన్ గారు ఇతర అమరులు ఇట్లనిరి. ఓ అల్లాహ్! వీరిని కరుణించి వీరికి మార్గదర్శనము ప్రసాదించుము. వాస్తవమేమనగా ప్రేమనురాగము మానవునిలో యున్నప్పుడు అతని రూపు రేఖలు మారిపోవును. అతని మాటలో ప్రభావము ఏర్పడును. అతని ముఖ కాంతి కిరణాలు ప్రజలను ఆకర్షించును." హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. "నాకింకా గుర్తున్నది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో వేలాది మంది (ఇక్కడికి) ఖాదియాన్ వచ్చినారు. వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినప్పుడు ఈ ముఖము అసత్యులది కాదని అనిరి. వారు వారి నోట ఒక్క అక్షరము కూడ వినకుండానే విశ్వసించిరి". (అల్లాహ్ తాలా కె రాస్తేమేం తకాలీఫ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 96)

ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించుచున్నవి. మేము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఇది అసత్యుల ముఖము కాజాలదని బైఅత్ చేసినామని నాకు అనేక ఉత్తరములు వచ్చుచుండును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారని మరల హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు ప్రస్తావించిరి. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలు చేరినారు. ఇట్లనిరి. "నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనేక సార్లు విన్నాను. వారిట్లనేవారు. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలున్నారు. మొదటి రకము ఏమనగా నా ప్రకటనను అర్థము చేసుకొని, గమనించి అహ్మదీయులైనారు". (ఆ కాలములో ఇస్లాం స్థితి చాలా చెడిపోయి యుండెను. ముస్లిముల ఐక్యత పూర్తిగా విచ్ఛిన్నమై యుండెను. అందుకే






వివిధ రకముల వ్యక్తిత్వములు ఏర్పడెను. ఆ వివిధ రకముల వ్యక్తిత్వములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను విని, జమాఅత్ సిద్ధమగుచు చూచి, స్వీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి స్థితులను వివరించుచున్నారు. వారు మూడు రకాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటి రకము వారి గురించి ఇట్లంటున్నారు.) వీరు నా ప్రకటటను అర్థము చేసుకొని ఆలోచించి అహ్మదీయులైనారు. “నా అవతరణ ఉద్దేశమేమిటో వారికి తెలుసు. గతములో సందేశహరుల జమాఅత్‌లు ఏ విధముగా త్యాగములు చేసినవో మనము కూడ త్యాగములు చేయవలెనని వారికి తెలుసు.

కాని మరొక రకము ఏమనగా వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి వలన మాత్రమే మన జమాఅత్‌లో చేరినారు”. (వారికి అవతరణ ఉద్దేశము తెలియదు. కాని వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినారని మాత్రమే బైఅత్ చేసినారు. ఇట్లనిరి) “వారు వారి ఉపాధ్యాయులుగా యుండిరి. వారిని గౌరవనీయ, వివేకులుగా భావించేవారు. మౌల్వీ గారు అహ్మదీ అయినందున రండి మనము కూడ అహ్మదీలగుదామని వారనిరి. మన సంస్థతో వారి బంధము మౌల్వీ గారి వలన ఏర్పడినది. సంస్థ వివేకము, ఉద్దేశమును వారు అర్థము చేసుకోలేదు.

వీరు కాక మరో మూడో రకమైన వర్గము కొందరు యువకులది. వారి హృదయములో ధార్మికంగా కాక పోయినా జాతీయంగా ఇస్లాం బాధ యుండెను. (అనగా ధార్మికంగా ఎలాంటి బాధ లేకుండెను. కాని ముస్లిముల స్థితి చూచి ఒక వర్గము, సంస్థ యుండవలెనని కోరిరి. కనుక ఇటువంటి వారు కూడ జమాఅత్‌లో ప్రవేశించిరి. కాని ధర్మముపై అధిక శ్రద్ధ గలదని తర్వాత వారు చూచినప్పుడు వారిలోని అనేకులు వివిధ సమయములలో విడిపోయిరి. ద్వితీయ ఖిలాఫత్ సమయములో కూడ వారిలోని అనేకులు విడిపోయిరి.

నేడు కూడ ముస్లిములలో నుండి నవయువకులు ఉద్రేకము కలిగి యున్నారు. తప్పుడు మార్గములో ఉగ్రవాద సంస్థలలో చేరి కేవలము ముస్లిముల జాతీయ గుర్తింపు కొరకు జాతీయంగా మన కొరకు ఒక సంస్థ, ఒక వర్గము యుండవలెనని వారు భావింతురు. కాని వారికి ధార్మికంగా ఏమియును తెలియదు. ఇరాక్, సీరియా నుండి అందుచున్న నివేదికలలో ఇట్లుండును. వారి అనేక కార్యముల గురించి ఇవి ఖుర్ఆన్, హదీసు ప్రకారము లేవని అడిగినచో మాకీ విషయము తెలియదని వారందురు. మాకు చెప్పిన విధముగా, దీని ద్వారా ముస్లిముల ప్రత్యేకత ఏర్పడుచున్నది. దీనిని మేము ఇస్లాం పేరున స్థాపించవలెను. ఇటువంటి వారు కూడ యుందురు. జాతీయంగా మేము ఏకము కావలెనని వారు కోరుదురని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.) “వారిలో ఒక వర్గము యుండవలెను. కొన్ని సంస్థలు ఏర్పాటై పాఠశాలలు జారీ కావలెను.” (కొందరు జాతీయపరంగా సత్కార్యములు చేయదలతురు) “కాని సాధారణ ముస్లిముల కొరకు ఒక వర్గము ఏర్పాటు చేయుట వారికి అసాధ్యమైనందున మన వద్ద నున్న ఒక సమూహమును చూచి వారు మన వైపు వచ్చిరి. పాఠశాలలు ఏర్పాటై ప్రజలు పట్టాలు పొందవలెనని వారు కోరుచున్నారు. అందుకే వారు మన జమాఅత్‌ను ధర్మము కాదు, ఒక సంస్థగా భావింతురు. ప్రపంచములో ప్రగతికి భావించు మార్గములు వేరు. ధర్మములో ప్రగతికి భావించు మార్గములు వేరు. సంస్థలు ఒక రకంగా ప్రగతి చెందును, ధర్మము మరో రకంగా ప్రగతి చెందును. ధర్మ ప్రగతికి ప్రవర్తనలను చక్కదిద్దుట అనివార్యము.” (ప్రవర్తనలు సరి అగుట, గొప్ప ప్రవర్తనలు యుండుట ధర్మ ప్రగతికి అనివార్యము.) “త్యాగము, అంకిత భావము ఏర్పాటు కావలెను. నమాజులు చదువవలెను.” (తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి కలుగును) “ఉపవాసములు యుండవలెను. అల్లాహ్ తాలాపై నమ్మకము పెంచవలెను. అతని వినమ్రత, విధేయతకై ప్రతిజ్ఞ చేయవలెను. మనము అన్ని విషయములు మాట్లాడినచో ప్రపంచ దృష్టిలో మనము పిచ్చివారమగుదుము. కాని అల్లాహ్ దృష్టిలో మన కంటే గొప్ప వివేకవంతులు ఎవరుండరు. ముస్లిములు ఆర్థిక త్యాగములు చేసినప్పుడు దాంబికులు ముస్లిములను అవివేకులని అందురని పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. నగదును వృధా చేయుచున్నారు. తమ నగదును ఏదేని మంచి కార్యములో వినియోగించు తెలివి లేదు. ఏదేని విధముగా వారు సమయములను త్యాగము చేసినప్పుడు వీరు పిచ్చివారని అందురు. తమ సమయమును నాశనము చేయుచున్నారు. వీరు ప్రగతి ఎలా సాధింతురు. అనగా ముస్లిములను వారు అవివేకులు లేదా పిచ్చివారందురు. ఈ రెండు నామములే వారు ముస్లిములకు పెట్టియుండిరి. కాని తర్వాత ఈ అవివేకులే ప్రపంచ ఉపాధ్యాయులుగా ఎదిగిన విషయమును గమనించుము. కనుక దాంబికులు అవివేక పద్ధతి అని అంటున్న ఆ అవివేక పద్ధతిని మన జమాఅత్ అవలంభించనంత వరకు దానికి సఫలము లభించదు. అవసరమొచ్చినప్పుడు మీరు అబద్ధము కూడ చెప్పదలచినచో, అవసరమొచ్చినప్పుడు కుట్ర కూడ చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు మోసముతో పని చేయదలచినచో, అవసరమొచ్చినప్పుడు చాడీలు చెప్పి కూడ లబ్ది పొందదలచి కూడ సఫలము లభించవలెనని ఆశించినచో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానము చేసిన సఫలము మీకెన్నడు లభించదు. ఈ విషయములు ప్రాపంచిక సంస్థలలో పనికి వచ్చును కావచ్చు.” (కుట్ర కూడ, మోసము కూడ, చాడీలు కూడ, నిందారోపణ కూడ, ఒకరు మరొకరి పాదములను వెనక్కి లాగుట కూడ) “కాని వీటి వలన ధర్మములో శుభము కలుగక అల్లాహ్ తాలా శాపము పడును.”(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 19 పుట 686-688, అల్‌ఫజల్ దినపత్రిక 27 సెప్టెంబర్ 1938 పుట 3)

కనుక సర్వ గొప్ప సత్‌ప్రవర్తనలు, ఆధ్యాత్మికతలో అభివృద్ధి అను విషయములు ధార్మిక జమాఅత్‌లలో యుండవలెను. కనుక ప్రతి అహ్మది తన విశ్వాస ప్రమాణములను, ఆధ్యాత్మిక ప్రమాణములను గొప్ప స్థాయికి చేర్చవలసిన అవసరమున్నది.

తాలీముల్ ఇస్లాం ఉన్నత పాఠశాల స్థాపన నేపథ్యము, అవసరము గురించి వివరించుచు ఒక సంఘటన వారిట్లు తెలిపిరి. ఒకప్పుడు తాలీముల్ ఇస్లాం కళాశాల ప్రారంభమైనది. ఇన్ని లక్షల రూపాయలు మాకు వెంటనే కావలెనని అప్పుడు ఆలోచించుచుంటిమి. కళాశాల నడుపుటకు ఇన్ని లక్షల సంవత్సర ఆదాయము అవసరముండును. లక్షలలో ప్రణాళికలు రూపొందించుచుంటిమి. అప్పటి ఆ స్థితి గురించి వారిట్లు తెలిపిరి. “వాస్తవానికి ఒకప్పుడు ఉన్నత పాఠశాల కొనసాగించుట కూడ కష్టముండెను. ఇక్కడ ఖాదియాన్‌లో ఆర్యుల ప్రాథమికోన్నత పాఠశాల యుండెడిది. ఆరంభములో ఇందులో మన విద్యార్థులు కూడ పోవడం మొదలు పెట్టిరి. మీరు మాంసము భుజించకూడదని ఆర్య ఉపాధ్యాయులు బోధించడం మొదలు పెట్టిరి.” (హిందువులు మాంసము భుజించరు.) “మాంసము భుజించుట హింస అనబడును. ఇస్లాంపై దాడులు జరిగే

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

విధముగా వారు విమర్శలు చేసేవారు. విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి ఆయా విమర్శలను తెలిపేవారు." (ఇట్లనిరి) ఇక్కడ ఖాదియాన్‌లో ఒక ప్రాథమిక పాఠశాల యుండెడిది. అందులో కూడ దాదాపు ఉపాధ్యాయులు (టీచర్ల)లందరు ఆర్యులే వచ్చేవారు. ఈ విషయములనే బోధించేవారు. మొదటి రోజు నేను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం కొరకు పోయినప్పుడు (అనగా హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తమ గురించి చెప్పుచున్నారు. నేను ప్రాథమిక పాఠశాలకు విద్యాభ్యాసం కొరకు పోయినాను) మధ్యాహ్నము నా కొరకు అన్నము వచ్చెను. నేను పాఠశాల నుండి బయటికి వచ్చి మధ్యాహ్న భోజనము కొరకు పాఠశాల ఆవరణలో ఒక వృక్షపు నీడన నేను కూర్చున్నాను. నాకింకా మంచిగా గుర్తున్నది. ఆ రోజు కాలేయము వండబడినది. నేను భుజించుటకు దానినే పంపిరి. అప్పుడు మియా అబ్దుల్లాహ్ గారి తండ్రి కీ.శే. మియా ఉమర్‌దీన్ గారు అదే పాఠశాలలో చదివేవారు. కాని వారు పై తరగతిలో చదివేవారు. నేను మొదటి తరగతిలో యుంటిని. నేను భుజించుటకు కూర్చొనగా వారు కూడ వచ్చిరి. వాస్తవానికి వారు ముస్లిములైనను నన్ను చూచి నీవు మాస్ (మాంసము) తింటున్నావా అని అనిరి. ఎందుకనగా ఆర్య ఉపాధ్యాయులు మాంసము తినుట హింస, అతి దుష్టమైన కార్యమని బోధించిరి. మాస్ అను పదమును నేను మొదటి సారి వారితో వినియుంటిని. అందుకే మాంసము అంటున్నారని నేను అర్థము చేసుకోలేక పోతిని. ఇది మాంసము కాదు కాలేయమని నేనంటిని. మాస్ అనగా మాంసమని వారనిరి. ఈ విధముగా మాస్ అను పదమును నేను మొదటి సారి వారి నోట వింటిని. మాంసమును తినుట చాలా దుష్టమైన కార్యము, దాని నుండి దూరముండవలెననే విధముగా వింటిని. సారాంశమేమనగా ఆర్య ఉపాధ్యాయులు ఇటువంటి విమర్శలు చేసేవారు, బాలలు ఇంటికి వచ్చి వారీ విమర్శలు చేయుచున్నారని తెలిపేవారు. తుదకు ఈ విషయము హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు చేరినది. ఏది ఏమైనప్పటికి జమాఅత్ త్యాగము చేసి ఒక ప్రాథమిక పాఠశాల స్థాపించవలెనని వారనిరి. ఇలా ప్రాథమిక పాఠశాల ప్రారంభమయ్యెను. మన జమాఅత్ చాలా గొప్ప లక్ష్యమును పొందినదని భావించబడెను. ఈ కాలములోనే మా బావ నవాబ్ ముహమ్మద్ అలీ గారు ప్రస్థానము చేసి ఖాదియాన్ వచ్చేసిరి. వారికి పాఠశాలల అతి ఉత్సాహము యుండెను. అందుకే వారు మాలియర్ కోట్లలో కూడ ఒక ప్రాథమికోన్నత పాఠశాల స్థాపించియుండిరి. ఈ పాఠశాలను ప్రాథమికోన్నతగా మార్చవలెనని నా కోరిక అని వారనిరి." (అనగా ఖాదియాన్ దానిని) నేనక్కడ పాఠశాలను మూసి వేసి అదే సహాయమును ఇక్కడ చెల్లింతును. తద్వారా ఖాదియాన్‌లో ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పాటయ్యెను. తర్వాత కొంత నవాబ్ ముహమ్మద్ అలీ గారి ఆసక్తి, కొంత హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు గారి ఉత్సాహము వలన ఇక్కడ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని నిర్ణయించబడెను. కనుక ఇక్కడ ఉన్నత పాఠశాల ప్రారంభమయ్యెను. ఇది నామమాత్రపు ఉన్నత పాఠశాలగా యుండెను. ఎందుకనగా ఇందులో బోధించేవారు ఇంట్రన్స్ ఉత్తీర్ణులైన వారుండిరి. బహుశా కొందరు ఇంట్రన్స్ అనుత్తీర్ణులైనవారు కూడ యుండిరి. కాని ఏదో ఒక రకంగా ఉన్నత పాఠశాల పేరు వచ్చెను. ఎకువ ఖర్చు చేసే స్థోమత జమాఅత్‌నకు లేకుండెను. ఆలోచన కూడ వచ్చే అవకాశము లేకుండెను. తుదకు ఒక సమయములో ప్రభుత్వము పాఠశాల, హోస్టల్ల నిర్మాణము వైపు అధిక దృష్టి సారించెను. కనుక పాఠశాల, హోస్టల్ల నిర్మాణము చేయువారికి ప్రభుత్వము సహాయము చేయుననే సమయము వచ్చెను. హ॥జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) హయాంలో ఇది పాఠశాలతో పాటు హోస్టల్‌గా మారినది. క్రమ క్రమంగా సిబ్బందిలో నైపుణ్యత ఏర్పడినది. విద్యార్థులు చదువుకొనసాగిరి. మొదట 150 యుండగా తర్వాత 3,4 వందలైనారు. అనంతరం 7,8 వందలు కూడ అయినారు. సుదీర్ఘ కాలము వరకు ఈ సంఖ్య కొనసాగెను. 3,4 సంవత్సరములలో ఒక్కసారిగా ప్రగతి చెంది 8 వందల నుండి 17 వందలకు చేరుకొనెను. వెయ్యి కంటే ఎక్కువ అమ్మాయిల సంఖ్య అయినదని నేను విన్నాను. అనగా బాల, మాలికలను కలిపినచో మూడు వేల వరకు సంఖ్య చేరును. తర్వాత మదర్స అహ్మదియ్య, కళాశాల కూడ ఏర్పాటైనవి. నా గత పిలుపు వలన మదర్స అహ్మదియ్యలో కూడ విద్యార్థుల సంఖ్య పెరగడం మొదలైనది. 25, 30 విద్యార్థులు ప్రతి సంవత్సరం రావడం మొదలైనారు. ఈ పరంపర కొనసాగినచో మదర్స అహ్మదియ్య, కళాశాల విద్యార్థుల సంఖ్య 6,7 వందలకు చేరును. లేదా అంత కంటే ఎక్కువే అగును. ఈ విధముగా మనకు ప్రతి సంవత్సరం వంద ముబల్లిఘ్‌లు లభింతురు. ఇంత మంది ముబల్లిఘ్‌లను సిద్ధము చేయవనంత వరకు మనము ప్రపంచములో సరిగ్గా పని చేయలేము." (ఇది కనీస సంఖ్య. అల్లాహ్ తాలా కృపానుసారము ఇప్పుడు వందలు అగుచున్నారు) "క్రీ.శ.1944లో నేను కళాశాలకు పునాది వేసియుంటిని. ఎందునగా మన భావి తరాల ఉన్నత విద్య మన చేతిలో యున్నది. ఒకప్పుడు మన జమాఅత్‌లో చాలా చిన్న పదవి, అతి కొద్ది ఆదాయము గల వారుండేవారు." (నిస్సందేహముగా దీనితో జమాఅత్ చరిత్ర కూడ తెలియును.) నిస్సందేహముగా కళాశాలలో చదివేవారు కూడ కొందరు అహ్మదీయులైనారు. కాని వారు అరుదుగా భావించబడిరి. అతి కొందరు తప్ప గొప్ప పదవీదారులు, అధిక ఆదాయము అర్జించువారు జమాఅత్‌లో చాలా తక్కువే యున్నారు. ఒక వ్యాపారస్తులు సేట్ లబ్దుర్రహ్మాన్ హాజి అల్లాహ్ రఖా గారు మద్రాసి యుండిరి. కాని వారి వ్యాపారము కూడ క్షీణించెను. వారి తర్వాత షేఖ్ రహ్మతుల్లాహ్ గారు గడిచిరి. వారు తప్ప మరెవ్వరు గొప్ప వ్యాపారస్తులు మన జమాఅత్‌లో లేకుండిరి. ఏ ఉన్నత పదవి గల వ్యక్తి కూడ లేకుండెను. హ॥జ్రత్ ఖలీఫా అవ్వల్ ఒక సారి నాతో ఇట్లనిరి. చూడు బాబు! సందేశహరులను ఆరంభములో పెద్ద వ్యక్తులు విశ్వసించరని ఖుర్ఆన్, హదీస్ ద్వారా తెలియును. కనుక మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేకపోవడం కూడ హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు నిదర్శనము. ఒక్క ఈ.ఏ.సి. మన జమాఅత్‌లో లేదు. ఈ విధముగా ఇ.ఏ.సి (ఇది ప్రభుత్వ ఉద్యోగుల విధానములో అసిస్టెంట్ కమీష్నర్‌ను అందురు కావచ్చు) చాలా పెద్ద వ్యక్తిగా భావించబడేది." హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. కానిప్పుడు చూడుము. ఈ.ఏ.సి.లు వీధులలో తిరుగుచున్నారు. వారి వైపు ఎవరు కన్నెత్తి కూడ చూడరు. ఒకప్పుడు మన జమాఅత్‌లో పెద్దవారు చాలా తక్కువ యుండిరి. తుదకు మన జమాఅత్‌లో ఏ పెద్ద వ్యక్తి లేదు. మన జమాఅత్ ఒక్క


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

ఈ.ఏ.సి.ని కూడ భరించలేదని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ అనిరి."(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 27 పుట 150-153)

నేడు అల్లాహ్ కృపానుసారము ప్రపంచములో వందలాది పాఠశాలలు, కళాశాలలు జమాఅత్ నడుపుచున్నది. అల్లాహ్ కృపానుసారము ప్రపంచములోని వివిధ దేశములలో పెద్ద పెద్ద నిపుణులు, అధికారులు యున్నారు. అహ్మదీయులు దేశ పార్లమెంట్ సభ్యులుగా కూడ యున్నారు. విధేయతలో కూడ క్రియాశీలకంగా యున్నారు. ప్రాపంచికములోనే కాదు ఆధ్యాత్మికతలో కూడ ముందున్నారు. ఆఫ్రీకాలోని పలు దేశములలో కొందరు అహ్మదీయులు ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను నిర్వహించుచున్నారు. ఇది కూడ అల్లాహ్ శుభములలో ఒక శుభము. ఏ విధముగా అల్లాహ్ ప్రగతి అందించుచున్నాడు.

ప్రారంభ అహ్మదీయులు ఎదుర్కొన్న కఠినములను, చాలా ఆరంభ కాలములోని దైవానుగ్రహములను వివరించుచు వారిట్లనిరి. "ఒకప్పుడు అహ్మదియ్య జమాఅత్‌ను నలు వైపుల నుండి హింసించేవారు." "అహ్మదీయులను హతమార్చుట, వారి గృహములను దోచుకొనుట, వారి ఆస్తులను వశపరచుకొనుట, వారి స్త్రీలకు విడాకులు ఇవ్వకుండానే మరో చోట వివాహము చేయుట ధర్మబద్ధమే కాదు, పుణ్యకారణమని మౌల్వీలు తీర్పు నిచ్చిరి. (నేడు కూడ ఇది జరుగుచున్నది. కాని ఆ కాలములో చాలా బీదలుండిరి. చాలా కఠినముగా వ్యవహరించేవారు. ఈ వ్యవహారము మౌల్వీలతో ఎల్లప్పుడు జరగినది. నేటి వరకు కొనసాగుచున్నది. కాని ఆ కాలములో జమాఅత్ అతి తక్కువ వున్నందున కఠినము తారాస్థాయికి చేరి యుండెను. ఇట్లనిరి) తమ ఆశ, ఈర్ష్యలను పూర్తి చేసుకొనుటకు సాకులు వెతికే దుష్టులు, దురుద్దేశులు ఈ తీర్పును పాటించడం మొదలు పెట్టిరి. (నికాహ్ చేసుకోకుండానే స్త్రీలను ధర్మబద్ధం చేసుకొనిరి. అనగా అహ్మదీయుల నుండి విడాకులిప్పించి తాము నికాహ్ చేయించుకొనిరి. ఇట్లనిరి.) "అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబబడుచుండిరి." (అహ్మదీయులు గృహముల నుండి వెడలగొట్టబడి ఉద్యోగముల నుండి తొలగించబడుచుండిరి.) "వారి ఆస్తులను బలవంతముగా వశపరచుకొనుచుండిరి. అనేకులు ఈ జగడమాడువారితో మోక్షము పొందే స్థితి కనిపించక విధి లేక ప్రస్థానము చేసేవారు. ప్రస్థానమునకు ఖాదియానే వారికి కనిపించేది. వారు ఖాదియాన్ రావడంతో అతిథుల ఖర్చులు మరింత ప్రగతి చెందినవి." (పెరిగినవి. "అప్పుడు జమాఅత్ ఒక్క వెయ్యి రెండు వెయ్యిల వరకు ప్రగతి చెందెను. కాని వారిలో ప్రతి ఒక్కరు హింసకు గురయ్యేవారు". (జమాఅత్ సంఖ్య ఒక్క వెయ్యి రెండు వేల వరకు చేరి యుండెను. కాని ప్రతి ఒక్కరు శత్రువు హింసకు గురయ్యేది) "ఒక్క వెయ్యి రెండు వేల మంది అనుక్షణం తమ ప్రాణము, తమ గౌరవము, తమ ఆస్తి, తమ ధన రక్షణ వ్యాకులతలో యుండేవారు, దివారాత్రులు ప్రజలతో చర్చలు, వివాదములలో నిమగ్నమై యుండేవారు. ప్రపంచమంతటా ఇస్లాం ప్రచారము కొరకు వారు ధనము చెల్లించుట, ధర్మము నేర్చుకొనుటకు ఖాదియాన్ వచ్చేవారి కొరకు అతిథ్య భారమును మోయుట, ఇంకా తమ పీడిత వలస సోదరుల ఖర్చులను భరించుట ఒక ఆశ్చర్యకరమైన విషయము." (ఈ చరిత్ర కూడ మనకు తెలిసియుండవలెను. సాధారణ విషయము కాదు) "వందలాది మంది రెండు పూటలు జమాఅత్ సంత్రంలో భోజనం చేసేవారు. పలువురు ఇతర నిరుపేదల అవసరముల ఏర్పాటు కూడ చేయవలసి వచ్చును. ప్రస్థానము చేసి వచ్చేవారి అధిక సంఖ్య, అధిక అతిథుల వలన అతిథి గృహము కాక ప్రతి ఒక్కరి గృహములో (ఖాదియాన్‌లో) అతిథి గృహముగా మారేది." "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గృహములోని ప్రతి గది శాశ్వత అతిథి గృహముగా మారేది." (అనగా ప్రతి గదిలో కుటుంబము నివాసముండెడిది. అనగా ఒక్కొక్క గది ఒక్కొక్క కుటుంబమునకు లభించియుండెను. గృహముగా మారి యుండెను.) "అందులో ఎవరో ఒకరు వలసదారులు, కుటుంబము యుండెడిది. అనగా భారము మానవుని శక్తి కంటే మించి పెరిగి యుండెను. ఉదయించు ప్రతి ఉదయము తనతో క్రొత్త క్రొత్త ఆపదలను, క్రొత్త క్రొత్త బాధ్యతలను తీసుకొని వచ్చేది. అస్తమించు ప్రతి సాయంత్రము తనతో క్రొత్త క్రొత్త ఆపదలు, బాధ్యతలను తీసుకొని వచ్చును. కాని اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ మధురమైన గాలి అన్నిటిని కట్టెపుల్ల వలే మటుమాయము చేసేది. జమాఅత్ భవనములను పెకిలి వేయుదుమని హెచ్చరించిన మేఘములను కొద్ది సమయములోనే అల్లాహ్ కృప, దయ రూపంలో మారిపోయేది. వాటి ఒక్కొక్క చినుకు కురుస్తూ اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ ద్వారా ధైర్యము కల్పించేది."

(దావతుల్ అమీర్ - అన్వారుల్ ఉలూమ్ సంపుటి 7 పుట 565, 566)

అనగా ఇంత కఠిన పరిస్థితిలో కూడ అల్లాహ్ మాకు సరిపోవును, పరిస్థితులు انشاءالله మారిపోవునని నమ్మకముండేది. నేడు కూడ పాకిస్తాన్‌లో ప్రత్యేకముగా ఇతర దేశములలో పరిస్థితులు ఇబ్బందికరముగా యున్నవి. అయినను అప్పటి భీకర స్థితి లేదు. ఆర్థికముగా కూడ మెరుగ్గా యున్నారు. ఇతర ఏర్పాట్లు కూడ అల్లాహ్ తాలా కృపానుసారము చాలా మెరుగ్గా యున్నవి. అల్లాహ్ శుభములు బహిర్గతమగుచున్నవి. అల్లాహ్ తాలా కృపానుసారము అహ్మదియ్యత్ ప్రపంచ కోణములకు వ్యాపించినది. ప్రస్థానము చేసి ఒక్క చోట ఏరడం లేదు. అహ్మదీయులు ప్రపంచములో వ్యాపించుచున్నారు. కొరత ఏర్పడినచో బయటకు వెళ్లగా అల్లాహ్ తాలా కృపానుసారము సౌకర్యములు కలుగుచున్నవి. కొన్ని ఆపదలు వచ్చినను اَلَیۡسَ اللّٰہُ بِکَافٍ عَبۡدَہٗ ఆదుకొనును. నేడు కూడ మనకు ఆసరాగా నిలుచుచున్నది. ప్రపంచ నలు మూలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్రములు కొనసాగుచున్నవి. మనము అల్లాహ్‌తో స్మరించినచో అల్లాహ్ ఎన్నడు వీడలేదు, انشاءالله వీడదు కూడ. నిస్సందేహముగా త్యాగములు సమర్పించవలసి యుండును. అహ్మదీయులు అల్లాహ్ కృపానుసారము ఇచ్చుచున్నారు కూడ. కాని ప్రతి త్యాగము మనకు ఒక నూతన మార్గమును చూపును. అల్లాహ్ ప్రసాదించుటలో ఎలాంటి లోపము రానివ్వడు.

దైవ రక్షణ మహిమ గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఒక సంఘటన ఇట్లు తెలిపిరి. "దైవ రక్షణ ఉదాహరణలో భాగంగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములోని ఒక సంఘటనను ప్రస్తావింతును. లా కాలెజ్ లాహోర్ ప్రిన్సిపల్ కువర్ సేన్ తండ్రికి హజ్రత్ గారితో సత్సంబంధముండెను. ఎంత వరకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎప్పుడైనా నగదు అవసరమున్నచో వారితో రుణము తీసుకునేవారు. (ఈ కువర్ సేన్ గారు హిందువులు.) వారికి కూడ హజ్రత్ గారి పట్ల ఎంతో అభిమానముండెను.

జీలం వాజ్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరపున వాదించాలని వారు తమ కుమారునికి టెలిగ్రామ్ పంపిరి. ఈ అభిమానమునకు కారణమేమనగా యవ్వనంలో వారు మరి కొందరు మిత్రులతో కలిసి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట సియాల్కోట్‌లో నివాసముండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం


**ప్రవచనములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ਕਾਦੀਆਨ
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 12 MAR 2020 Issue No. 11.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ద్వారా అనేక సంకేతములను చూచిరి. ఆ సంకేతములలో ఒక సంకేతము ఏమనగా ఒక రాత్రి వారు (అ) మిత్రులతో కలిసి నిద్రించుచుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాత్రి నిద్ర లేచిరి. గృహములో ప్రమాదమున్నదని వారికి ఆలోచన కల్పించబడెను. మిత్రులందరిని లేపి గృహములో ప్రమాదమున్నది, కనుక బయటికి వెళ్లవలెనని అనిరి. నిద్ర వలన మీకు అనుమానము కలిగినదని మిత్రులందరు మరల నిద్రించిరి. కాని వారి ఆలోచన పెరిగినది. మరల మిత్రులను లేపి పై కప్పులో బెనికిన శబ్దము వచ్చుచున్నది. గృహమును ఖాళీ చేయాలని అనిరి. మీరు మా నిద్రను ఎందుకు పాడు చేయుచున్నారు. కొన్ని కట్టెలలో ఇటువంటి శబ్దము కీటకముల వలన వచ్చును. ఇది సాధారణ విషయమేనని మిత్రులనిరి. సరే మీరు నా మాట విని బయటికి వెళ్లండని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్టుదలతో అనిరి. తుదకు మిత్రులు విధిలేక బయటికి వెళ్లిరి. నా వల్లనే అల్లాహ్ ఈ గృహమును ఇంకా పడకుండా ఆపినాడని వారికి నమ్మకమున్నందున ముందు మీరు బయటికి వెళ్లండి తర్వాత నేను వస్తాను అనిరి. మిత్రులు బయటికి వచ్చిన తర్వాత వారు ఒక్క పాదము మెట్లపై పెట్టగానే పై కప్పు పడిపోయినది. చూడండి! పై కప్పు స్థితిని చూచి ఇది పడునని అర్థము చేసుకొనుటకు వారు ఇంజనీర్ కాదు. ఇంకా వారు బలవంతముగా ప్రజలను నిద్రలేపినంత వరకు పై కప్పు తన స్థానములో అలాగే యున్నది. వారు బయటికి వెళ్లనంత వరకు అది పడిపోలేదు. కాని వారు పాదము లేపగానే పై కప్పు పడిపోయినది. ఇదేదో అనుకోకుండా జరిగినది కాదు. రంక్షించే ఉనికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను రక్షించదలచెను. అందుకే వారు బయటికి వచ్చిన తర్వాతనే అది కుప్పకూలినది. కనుక రక్షించు ఉనికి లక్షణమునకు ఇది సాక్ష్యము. అందుకు ఒక సజీవ సాక్షి గలదు."

(హస్తి బారీ తాలా – అన్వారుల్ ఉలూమ్ సంపుటి 6 పుట 324,325)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ చూపిన మరో సంఘటనను ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ప్రస్తావించేవారు. ఒక సారి నేను అమృత్సర్ నుండి బటాలాకు వచ్చుటకు టాంగాలో ఎక్కినాను. ఒక భారీ శరీరము గల హిందువు కూడ నాతో టాంగాలో కూర్చొనెను. అతడు నా కంటే ముందు టాంగాలో కూర్చున్నాడు. తన సౌకర్యము కొరకు తన పాదములను మంచిగా చాపినాడు. తుదకు నేను కూర్చొనే ముందటి చోటును కూడ ఆక్రమించుకొనెను. (అందులో కూడ ఆటంకము కలిగించెను) కనుక (హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి) నేను చాలా కొద్ది స్థలములో కూర్చున్నాను. ఆ రోజులలో వ్యక్తి స్పృహ కోల్పోయే స్థితిలో ఎండ తీవ్రముగా పడుచుండెను. నన్ను ఎండ నుండి రక్షించుటకు అల్లాహ్ (ఏమి చేసినాడనగా) ఒక మేఘమును పంపెను. అది టాంగాపై నీడ పరుచుచుమా వెంట బటాలా వరకు వచ్చెను. ఈ దృశ్యమును చూచి మీరు అల్లాహ్ సమీపులుగా కనిపించుచున్నారని ఆ హిందువు అనెను."

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 17 పుట 534,535)

మానవుడు ఆశ్చర్య పడే విధముగా అల్లాహ్ తన దాసులతో వ్యవహరించును. కాని ఆరాధన అనే నిబంధన గలదు. ఇటువంటి వ్యక్తి అంతము తప్పక శుభమగును. బాహ్యముగా అతడు ప్రాపంచిక వ్యక్తుల దృష్టిలో అవమానమును ఎదుర్కొనును. కాని తుదకు అతడు సత్కారము పొందును. బాహ్యముగా అతడు నిందకు గురికావచ్చును. కాని తుదకు అతడు సత్కార్యుడని తేలును. ఒక రకంగా అతని ఆరంభము ఆరాధన కాగా అతని అంతము సహకారమగును." అనగా అల్లాహ్ సరియైన దాసుడై అతన్ని ఆరాధించినచో, అతని దాసునిగా యున్నచో అల్లాహ్ సహాయము వెంట యుండును. అల్లాహ్ తాలా ప్రతి దుష్టమునకు వ్యతిరేకముగా సహకరించును.

తన శిశువులపై మంచి ప్రభావము వేయుట, సత్కార్యములను పంచి పెట్టుట, శిశువుల శిక్షణ, మానవత్వము పట్ల కలత విషయములో ఒక సాధారణ బోధకుడు, అల్లాహ్ పంపిన అవతారుని మధ్య చాలా వ్యత్యాసముండును. దీనిని ఒక ఉదాహరణతో వివరించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. హజ్రత్ మున్షి అహ్మద్ జాన్ లుధ్యానా గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేయక ముందే మృతి చెందిరి. కాని వారి ఆధ్యాత్మిక కాంతి చురుకుగా వున్నందున ప్రకటన కంటే ముందే వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఇట్లు వ్రాసిరి. అనగా మా లాంటి రోగుల చూపు మీపైనే యున్నది. మీరు అల్లాహ్ కొరకు మసీహా (వైద్యులు) కాగలరు.

వారు (అనగా మున్షి అహ్మద్ జాన్ గారు) తమ సంతానమునకు ఉపదేశించిరి. నేనిప్పుడు మరణించుచున్నాను. కాని మిర్జా గారు ఒక ప్రకటన తప్పక చేయుదురను విషయమును మంచిగా గుర్తుంచుకొనుము. మిర్జా గారిని తప్పక స్వీకరించవలెని నేను మీకు మరణాదేశమిచ్చుచున్నాను. అనగా వారింత స్థాయి ఆధ్యాత్మిక మహాపురుషులై యుండిరి. వారు 12 సంః।ల వరకు తమ బోధకుని సేవలో ఎడ్లతో నడిచే గిర్ని నడిపిరి." (బోధకుడు ఎద్దు స్థానమున వీరిని పెట్టినారు కావచ్చును.) "12 సంః।ల వరకు అతని కొరకు పిండి పట్టిరి. అప్పుడు వారు ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి." (అనగా 12 సంః।ల వరకు ఎద్దు వలె గిర్నిలో పిండి పట్టిన తర్వాత వారికి ఆధ్యాత్మిక పాఠములు నేర్పసాగిరి.) ఇట్లనిరి. "అప్పుడు ఆధ్యాత్మికులనబడేవారు (ఆ కాలపు గురువులు, ఆధ్యాత్మికులనేబడే వారు) కూడ ప్రజలకు ఆధ్యాత్మిక విషయములు బోధించుటకు చాలా లోభితనముతో వ్యవహరించేవారు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ విషయములన్నిటిని ప్రపంచమునకు చెప్పడమే కాకుండా వారి కంటే వేల రెట్లు అధికముగా చెప్పిరి. ప్రజలకు తెలియని విషయములు చెప్పిరి. ఈ విధముగా విద్యలను వారు ప్రపంచమంతటా వ్యాపింపజేసిరి. కాని హదీసులలో తెలిపినట్లు ప్రపంచము వాటిని గౌరవించలేదు.

(ఖుత్బాతె మహ్మూద్ సంపుటి 25 పుట 23,24)

ప్రపంచమును సవరించి, అల్లాహ్‌కు చేరువగా చేయుచుటకు పంపిన వ్యక్తులతో సాధారణ, బాహ్య స్థితిలో బోధకులైన వారు వ్యక్తులు పోటీ పడలేరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఇట్లు ఉపదేశించిరి. "అల్లాహ్ అతని సృష్టిలో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమానురాగ, అభిమాన బంధమును మరల ఏర్పాటు చేయుటకు అల్లాహ్ నన్ను నియమించెను."

వారిట్లనిరి. "ప్రపంచ తెర నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను బహిర్గత పరచుటకు, మానసిక అంధకారముల క్రింద నలిగిపోయిన ఆధ్యాత్మికతను చూపుటకు."

ఇట్లనిరి. "అన్నిటి కంటే కాంతివంతమైన దైవ ఏకత్వమును అన్యారాధన కలుషితము నుండి పవిత్రము చేసి ప్రపంచములో మరల శాశ్వతముగా నాటుటకు."

(లెక్చర్ లాహోర్ – రూహానీ ఖజాయిన్ సంపుటి 20 పుట 180)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz